

ఈ దేశ సౌభాగ్యమంతా
యువజనుల చేతుల్లోనే ఉంది
- సర్దార్ వల్లభాయ్ పటేల్

REGD NO : APTEL 16144

# జనస్వరం

పవర్

అక్షరమే ఆయుధం

www.janaswaram.com

**పాఠకులకు విజ్ఞప్తి**

జనస్వరం న్యూస్ తెలుగు వారపత్రిక ద్వారా తక్కువ ఖర్చుతో పుట్టినరోజు శుభాకాంక్షలతో పాటు అన్ని కార్యక్రమాలకు ప్రకటనలకు సంప్రదించండి.

మా మెయిల్ ఐడీ : janaswaramnews@gmail.com

మొబైల్ నెంబర్ : 9642067900

సంపుటి : 1 సంచిక : 81 ఎడిటర్ : నరేష్ సాకే వార సంచిక : (13-02-2022) పేజీలు : 10

# రైల్వే ప్రాజెక్టులు పూర్తిపై రాష్ట్ర ప్రభుత్వానికి చిత్తశుద్ధి లేదు

- రాష్ట్ర ప్రభుత్వ వాటా జమ చేయకపోవడమే అసలు సమస్య
- కోటిపల్లి - నరసాపురం రైల్వే లైన్ ఎప్పటికి పూర్తవుతుంది
- జనసేన అధ్యక్షుడు పవన్ కళ్యాణ్



హైదరాబాద్, (జనస్వరం) : ఏపీలో రైల్వే ప్రాజెక్టులు ఎందుకు జాప్యం అవుతున్నాయో కేంద్ర రైల్వే మంత్రిత్వ శాఖ ఇచ్చిన వివరణతో ఇక్కడి వైసీపీ ప్రభుత్వ వైఖరి అందరికీ తేటతెల్లమైంది. అభివృద్ధిలో భాగమైన రైల్వే లైన్ల నిర్మాణం, విస్తరణలపై రాష్ట్ర ప్రభుత్వానికి ఏంత మాత్రం చిత్తశుద్ధి లేదు. రైల్వే, రాష్ట్ర ప్రభుత్వాల భాగస్వామ్యంతో పూర్తి కావల్సిన ఈ ప్రాజెక్టులు రాష్ట్ర ప్రభుత్వ అలసత్వం వల్లే జాప్యం అవుతున్నాయి. రాష్ట్ర ప్రభుత్వం తన వాటాగా సమకూర్చాల్సిన నిధులను విడుదల చేయకపోతే పనులు ఎలా సాగుతాయి. కీలకమైన రైల్వే లైన్లు అసంపూర్తిగా ఉండిపోయాయి. కోటిపల్లి – నరసాపురం రైల్వే లైన్ అనేది ఎప్పటి నుంచో వింటున్నదే. ఈ ప్రాజెక్టుకు 25 శాతం వాటా రాష్ట్ర ప్రభుత్వం ఇవ్వాలి. ఆ మొత్తాన్ని ఇవ్వకపోవడంతో ముందుకు వెళ్ళడం లేదు. రాష్ట్ర ప్రభుత్వం రూ.358 కోట్లు ఇస్తే పనులు మొదలవుతాయి. ఈ రైల్వే లైను పూర్తి చేస్తే ఉభయగోదావరి జిల్లాలకు ఎంతో ప్రయోజనం ఉంటుంది. దీనిపై ప్రభుత్వానికి శ్రద్ధ లేదు. అలాగే నడికుడి – శ్రీకాళహస్తి ప్రాజెక్టుకు రూ.1351 కోట్లు, కడప – బెంగళూరు లైనుకు రూ.289 కోట్లు, రాయదుర్గం – తుముకూరు లైనుకు రూ.34 కోట్లు రాష్ట్ర ప్రభుత్వం సమకూర్చాలి. నిధులు ఇవ్వరు, భూసేకరణ కూడా చేయరు. రాష్ట్ర ప్రభుత్వం తన బాధ్యత విస్మరిస్తే రైల్వే ప్రాజెక్టులు ఎలా పూర్తవుతాయి? మౌలిక వసతుల అభివృద్ధి ఏ విధంగా సాధ్యం అవుతుంది. ఇలాగైతే ఈ లైన్లు ఎప్పటికి పూర్తవుతాయి. విశాఖ రైల్వే జోన్ ప్రకటన అయినా అది కార్యరూపం దాల్చే విధంగా చేయడంలో వైసీపీ ఎంపీలు విఫలం అవుతున్నారు. రైల్వే ప్రాజెక్టుల నిర్మాణం పూర్తి చేయించలేరు... ప్రకటన అయిన జోన్ ను ముందుకు తీసుకువెళ్ళేందుకు చిత్తశుద్ధితో కృషి చేయలేరు. రైల్వే లైన్ల పూర్తికి ఆ శాఖ మంత్రి చెప్పిన సమాధానంలో అంశాలను ముఖ్యమంత్రికి వివరించి రాష్ట్ర వాటా నిధులు విడుదల చేయించాల్సిన బాధ్యత వైసీపీ ఎంపీలపై ఉంది.

## విచిత్ర ధోరణి... కపట మనస్తత్వం...

# సీఎం జగన్ రెడ్డిది

అమరావతి, (జనస్వరం) : సమస్యను సృష్టించడంలో తానే ప్రధాన కారకుడై, దాన్ని జటిలం చేసి చివరికి తనను బతిమలాడుకునే పరిస్థితి తీసుకురావడం,దానికో అద్భుతమైన పబ్లిసిటీ స్టంట్లు చేయడం ముఖ్యమంత్రి జగన్ రెడ్డికే చెల్లిందని జనసేన పార్టీ రాజకీయ వ్యవహారాల కమిటీ ఛైర్మన్ నాదెండ్ల మనోహర్ వ్యాఖ్యానించారు. ఆంధ్రప్రదేశ్ ముఖ్యమంత్రిది విచిత్ర ధోరణి, కపట మనస్తత్వం అని మండిపడ్డారు. ఇలాంటి పరిస్థితులు బాధ కలిగిస్తున్నాయన్నారు. సినీ ప్రముఖుల పరిస్థితే ఇలా ఉంటే సామాన్యుడి పరిస్థితి ఏమిటని జనసేన పార్టీ తరపున ప్రశ్నిస్తున్నామన్నారు. ఉద్యోగుల

3

- సమస్యను సృష్టిస్తారు... తానే పరిష్కరిస్తానని ప్రచారం చేసుకొంటారు
- సినీ ప్రముఖుల్ని పిలిచి పబ్లిసిటీ స్టంట్ చేశారు.
- సినీ ప్రముఖుల పరిస్థితే ఇలా ఉంటే సామాన్యుడి పరిస్థితి ఏంటి?
- విశాఖ రమ్మని పిలుస్తున్న సీఎంకి అమరావతి గుర్తుకు రాలేదా?
- సినిమా టిక్కెట్ల కోసం కేటాయించిన సమయాన్ని సమస్యల పరిష్కారం కోసం కేటాయించరా?
- సామాన్యుడి అర్జీకి సీఎం కార్యాలయం స్పందించే పరిస్థితి లేదు
- సీఎం సహాయ నిధి నుంచి వందల కోట్లు మాయం చేశారు
- పవన్ కళ్యాణ్ వ్యక్తిగత లబ్ధి కోసం మాట్లాడే వ్యక్తి కాదు.
- జనసేన పీఏసీ ఛైర్మన్ నాదెండ్ల మనోహర్

## పార్టీలోకి భారీగా చేరికలు

అనంతపురం (జనస్వరం) : అనంతపురం అర్బన్ లోని స్థానిక రాంనగర్ కార్యాలయంలో జిల్లా అధ్యక్షులు టి.సి.వరుణ్, నగర అధ్యక్షులు పొదిలి బాబురావు ఆధ్వర్యంలో నగరంలోని 39, 41, 47 డివిజన్ల టీడీపీ, సీపీఎంల నుండి జనసేన పార్టీలోకి చేరారు. వారికి కండువాలు వేసి సాదరంగా ఆహ్వానించారు. అలాగే జిల్లాలో ఉన్న వడ్డెరలను ఏకతాటి పైకి తెచ్చి జనసేన అధ్యక్షులు పవన్ కళ్యాణ్ ఆశయాలను ప్రజల్లోకి బలంగా తీసుకువెళ్లి జనసేన పార్టీని బలోపేతం చేసే దిశగా అడుగులు వేస్తామని తెలియజేశారు. పార్టీలో కొత్తగా చేరిన వారికి వివరాలు 2 లో ...



## పనికిమాలిన మంత్రి

# వెల్లంపల్లి

- నియోజకవర్గ అభివృద్ధికి మూడు సంవత్సరాలుగా గాలికొదిలేశారు
- కేవలం అవినీతి సంపాదన మాత్రమే ప్రేమించారు
- ఉద్యోగస్తులు లక్షలాదిగా రోడ్డుపైకి వచ్చి ప్రభుత్వానికి వ్యతిరేకంగా పోరాటం చేశారు
- అందువల్లే ప్రభుత్వం ఉద్యోగస్తులతో కాళ్లబేరానికి వచ్చి కొన్ని డిమాండ్లను నెరవేర్చేందుకు ప్రభుత్వం ముందుకు వచ్చింది
- జనసేన పార్టీ విజయవాడ నగర అధ్యక్షుడు పోతిన వెంకట మహేష్

విజయవాడ, (జనస్వరం) : జనసేన పార్టీ పశ్చిమ నియోజకవర్గ కార్యాలయంలో ఏర్పాటు చేసిన విలేకరుల సమావేశంలో నగర అధ్యక్షులు రాష్ట్ర అధికార ప్రతినిధి, పశ్చిమ నియోజకవర్గ ఇన్చార్జి పోతిన వెంకట మహేష్ మాట్లాడుతూ ఉద్యోగస్తులకు జీతాలు పెంచుతామని పెంచకుండా పిఆర్సి ద్వారా జీతాలు తగ్గించి ప్రభుత్వం మోసం చేయబట్టే ఉద్యోగస్తులు లక్షలాదిగా రోడ్డుపైకి వచ్చి ప్రభుత్వానికి వ్యతిరేకంగా పోరాటం చేశారని అందువల్లే ప్రభుత్వం ఉద్యోగస్తుల తో కాళ్లబేరానికి వచ్చి కొన్ని డిమాండ్లను నెరవేర్చేందుకు ప్రభు త్వం ముందుకు వచ్చిందని, సీఎం జగన్ మోహన్ రెడ్డి మనసుతో తీసుకున్న నిర్ణయం అయితే లక్షలాది మంది ఉద్యోగస్తులు రోడ్లపైకి వచ్చి ఎందుకు ధర్నా చేశారో మంత్రి వెల్లంపల్లి శ్రీనివాసరావు సమాధానం చెప్పాలని, మోసం చేసే నిర్ణయం కనుకనే ఉపాధ్యాయ సంఘాలు ఈరోజుకి పిఆర్సి కోసం ప్రభుత్వంపై ఉద్యమం చేస్తున్నారని ముందు ఈ అంశంపై మంత్రి సమాధానం చెప్పాలని, అదేవిధంగా 30 వేల మంది ఉద్యోగస్తులు రిటైర్మెంట్ అయితే సుమారు 14 వేల కోట్ల రూపాయలు చెల్లించాలని ప్రభుత్వం పదవీ విరమణ వయస్సు 60 నుంచి 62 పెంచడం వాస్తవం కాదా అని, ప్రావిడెంట్ ఫండ్స్ మీద లోన్స్ పెట్టుకుంటే ఏడాది కాలంగా 2,400 కోట్లు



చెల్లించకుండా వాయిదా వేయడం వాస్తవం కాదా అని, రిటైర్మెంట్ అయిన ఉద్యోగస్తుల బకాయిలు సుమారు ఐదు వేల కోట్ల రూపాయలు చెల్లించలేని ఈ ప్రభుత్వం పనికిమాలిన ప్రభుత్వం మని, ఉద్యోగస్తుల న్యాయమైన డిమాండ్లను పరిష్కరించాలని పవన్ కళ్యాణ్ స్పందిస్తే మంత్రి శ్రీనివాసరావు మంత్రి పదవీకాలం ముగుస్తున్నందున పవన్ కళ్యాణ్ పై నాలుగు విమర్శలు చేస్తే మరల పదవి వస్తుందని అపోహతో అవాకులు చవాకులు మాట్లాడుతున్నారని, ఈ రాష్ట్రంలో పనికిమాలిన మంత్రి ఎవరైనా ఉన్నారంటే అది మంత్రి వెల్లంపల్లి శ్రీనివాసరావు ఎందుకంటే ఆయన దేవాదాయ శాఖ మంత్రిగా పదవి చేపట్టిన నాటి నుంచి 150కి పైగా దేవాలయాల్లో దేవతామూర్తులను పాక్షికంగా ధ్వంసం చేశారని, రథాలను తగలబెట్టారని, మూడు సింహాలు దొంగిలించారని ఆయన ఒక్కటంటే ఒక్క కేసు కూడా ఛేదించలేని ఈ మంత్రి పనికిమాలిన మంత్రి కాకపోతే మరి ఏంటని ప్రశ్నించారు,

2

## ఎడిటోరియల్

దేశానికి వెన్నుముక రైతు అయితే, దేశానికి గుండె దేశ పౌరులని తెలుసుకోవాలి. దేశం అభివృద్ధి చెందటమంటే పౌరులు వారి బాధ్యతలను సక్రమంగా నిర్వహించినప్పుడే. దేశపౌరులంటే ఓటు హక్కు వున్న ప్రతి ఒక్కరు. పన్నులు కట్టడం, ఓటు వెయ్యడం మాత్రం చేస్తే బాధ్యతగా వున్నట్టు కాదు. ఒక్కరోజు జేబు పైన జండా పెట్టుకుంటేనో, తల ఎత్తి జండా వందనం చేస్తేనో, దేశ భక్తి గీతం వస్తే నిలబడితేనో, దేశం మీద ప్రేమ, భక్తి, గౌరవం వున్నట్టు కాదు. ప్రతి ఒక్కరు బాధ్యత తీసుకో వాలి. బాధ్యతగా వుండాలి. అప్పుడు అభివృద్ధి ఎందుకు జరగదో చూద్దాం.

**మొదటిగా ఇంటి బాధ్యత :**

ఇల్లు, బావుంటేనే ఊరు బాగుంటుంది. ఊరు, జిల్లా, రాష్ట్రాలు బాగుపడితేనే దేశం అభివృద్ధి చెందుతుంది. అంటే బాధ్యత ఇంటి నుంచే మొదలవ్వాలి, ఇంట గెలిచి రచ్చ గెలవాలి. చదువు శ్రద్ధతో చదువుకో వాలి. సొంతకాళ్ళ మీద నిలబడాలి, మీ ఇంటికి మీరు అండగా వుండాలి. సంస్కరం, గౌరవం, దయ ఇంటి వాతావరణంలో వుండేలాగ చూడాలి, మీరు వుండాలి. మీ ఇంటిని, ఇంటి సభ్యులలో ఆత్మీయత, అనురాగం, సాటి వారికి ఆదర్శంగా నిలవాలి. అందరూ ఒక్కటే. ఏ కుల మైనా, మతమైనా అనే ఆలోచన ఇంటిలోనుంచే, చిన్న వయసు నుంచి తెలిసేలాగ చెయ్యాలి. ఇంటి ఆనందం, మీ ఆనందం, మీ బాధ్యతగా తీసుకుంటే , దేశానికి మేలు చేసినట్టే.

"ఒక సత్కార్యాన్నో, ఘనకార్యాన్నో, నువ్వు చేయాలనుకుంటే దానికి ఎలాంటి ఫలం కలుగుతుందో అనే చింత నీకు వుండకూడదు."

– స్వామి వివేకానంద

**దేహ బాధ్యత – దేహ బలం :**

ఆరోగ్యం లేని జీవితం వ్యర్థం. సాటివారికి సాయం చేయాలనే కాంక్ష ఆరోగ్యమైన శరీరం వున్నవారు చెయ్యగలరు. సహజ వనరులను, ప్రకృతి పచ్చదనంలో జీవించటానికి ప్రయత్నాలు చేయాలి. పోషకాలతో కూడిన ఆహారం, శారీరక వ్యాయామం, యోగా, ధ్యానం, రోజు వారీ దినచర్యలో భాగం చేసుకోవాలి. ఆరోగ్యాన్ని బాధ్యత గా చూసుకుంటే, పనిలోని శ్రమకు అలసట వుండదు . చురుకగా ఆలోచనలు చేస్తారు.మీరు ఆరోగ్యం వుంటే, ఇతరులకు ఆరోగ్యం ముఖ్యమైనది అని అందరికీ చెప్పగలుగుతారు. సంపద ఎంత సంపాదించినా, ఆరోగ్య మే మహాభాగ్యం. ఒకరికి సాయం చేస్తే వచ్చే తృప్తి నుంచి వచ్చేది ఆరోగ్యమే. మన ఆరోగ్య బాధ్యత మనం తీసుకు ంటూ, ఇతరులకు ఆరోగ్యంగా వుండటానికి పొత్సాహా రం, వాటిలో పోషకాలు, వాటివల్ల లాభాలు, శారీరక వ్యాయామాల వల్ల కలిగే ప్రయోజనాలు తెలుపుతూ, ఆరో గ్యం ప్రథమ భాధ్యత అని తెలుకునేలాగా చేయాలి. మద్యపానం, ధూమపానం, మాదకద్రవ్యాలకు దూరంగా వుండాలి. ఆరోగ్యాన్ని నాశనం చేసే దురలవాట్లకు చేరువ కాకుండా మనల్ని మనమే నియంత్రించుకోవాలి. మన ఆరోగ్యంగా, ఉంటేనే సమాజంలో జరిగే తప్పొప్పులని ఎదురించ వచ్చు. సమస్యలకు పరిష్కారం చూడవచ్చు.

" బుద్ధిని ఉన్నత విషయాలతో అద్వితీయమైన ఆదర్శాలతో నింపుకొండి. రేయింబవళ్ళు వాటినే స్మరించండి. అప్పుడే అద్భుతాలు, అవకాశాలు సాధించగలరు."

# దేశ పౌరులు - బాధ్యతలు



**మనోబలం :**

దేహబలంతో మనోబలం తోడైతే ఆదర్శాలను అశయాలను అవలీలగా సాధించగలరు. పూర్వం దేశ రక్షణ కోసం ఆయుధం చేత పట్టారు. నేటి కాలంలో మనో ధైర్యమే పదునైన ఆయుధం. మనోబలమే అసలైన బలం. పోరాటం చేయాటమంటే కత్తులతో చేసే కాలం కాదు. కానీ, ఇప్పుడు పోరాటం అంతా అంతరంగంతో చెయ్యాలి. సమస్య మీద గళం ఎత్తాలంటే ఎన్నో కత్తుల్లాంటి మాటలు గుచ్చుకుంటాయి. వాటిని తట్టుకునే శక్తిని, మనోధైర్యాన్ని సమకూర్చుకోవాలి. సమస్యకు పరిష్కారం దొరికే వరకు, పట్టుదలతో, సంకల్పం నెరవేరాలంటే మనోబలంతోనే సాధ్యం. విషయ పరిజ్ఞానం పెంచుకుని, మనోనిబ్బరంతో ఎదుటవారి వాక్దాటికి నిలబడి సమాధానం చెప్పేలాగ వుం డాలి. వీలైనన్ని పుస్తకాలు చదవాలి. ప్రేరణ కలిగించే పలు కార్యక్రమాలు వీక్షించాలి. సమస్యలకు పరిష్కారం తెలిపే అంశాలను తెలుసుకొవాలి.మనోధైర్యాన్ని కొందరి కైనా నింపే ప్రయత్నం చేయాలి. మనసును చూపేది మాటతీరు అంటారు. అందరిలో వున్నప్పుడు ఖచ్చితంగా మాటలతో మర్యాద పలకాలి. మనోధైర్యంతో స్పందించే వారే దేశ అభివృద్ధికి సమిధలవుతారు. స్పందన ఎప్పుడూ సమస్య మీదనే చేయాలి. మనోబలంతో చేసే పనులు మహత్తరమైనవి.

**" మనస్సు ఎంత స్వచ్ఛంగా వుంటే, దానిని నిగ్రహించాలంటే పవిత్ర తప్పనిసరి. సంపూర్ణ మనో నిగ్రహానికి ఖచ్చితమైన నైతిక వర్తనమే సర్వస్వం."**

**సమాజంలో పాత్ర :**

ఇల్లు, శరీరం, మనసు బాగుంటే సమజానికి మనం ఇబ్బంది అవ్వము. కానీ, సమాజ పురోగతికి మన బాధ్యతగా ఏమి తీసుకోలేదని గుర్తించాలి. పక్కన నివసి ంచే వారితో, సఖ్యతగా మెలగాలి. రోడ్లు, నీరు, కరెంటు, పచ్చదనం అందరితో కలిసి, అందరిని కలుపుకొని, సమ స్యలను అధికారుల దృష్టికి తీసుకువెళ్ళాలి.సమస్యను గుర్తించడం, విధిగా ఒకటి, రెండు సార్లు ప్రయత్నించి వది లేయటం కాదు.సమస్యలు పరిష్కారం కాకపోవడానికి కారణం అదే. సమస్యను పట్టుదలతో, సహనంతో పరిష్క రించాలి. మన సమస్య కోసం మనం బాధ్యత తీసుకోక పోతే వేర్వేరు బాధ్యులు కారు. మనమే బాధితులం అవుతాం. పనిచేసే చోట జీతాల ఆరాటం కోసం మాత్రమే కాదు, హక్కుల కోసం కూడా పోరాడాలి. సంస్థల తప్పులు, లోపాలు, మోసాలు, గుర్తించాలి. ప్రశ్నించాలి…

న్యాయపరమైన చర్యలు అందరితో కలిసి ఫిర్యాదులు చేయాలి. నిత్యావసర వస్తువులవస్తువుల నాణ్యతను, నిత్యం పరీక్షించడం. ప్రతి విభాగంలో, ప్రతి వస్తువు యొక్క నాణ్యత, నైపుణ్యాల లోపల మీద ప్రశ్నలు సంధించాలి. సమాజానికి సంబంధించిన పని మీతో మొదలైనా, మీరు ఒక్కరే చేయాలి అనుకోకూడదు. సమా జంలో మీరు ఒంటరి కాదు. సమాజం మీ ఒక్కరిది కాదు. అందరినీ కలుపుకుంటూ అందరితో కలిసి ప్రశ్నించడం అయినా, పోరాటం అయినా చేయాలి. ఇంటి తరవాత ఇంటి చుట్టు పక్కల సమస్యలు తెలుసుకోవాలి. అన్ని చేయాలనే ఆవేశం కాకుండా, ఆలోచనతో ఒక్కో సమస్య తీసుకొవాలి. పెద్దవారి సలహాలు, సూచనలను తీసుకుని అధికారులను సంప్రదించి, సాను కులంగా సమస్యను తెలియజేయాలి. సఖ్యతతో కూడిన పనులు సకాలంలో చెయ్యగలరు. కొందరి యువకులను, ఉత్సాహవంతులను సంప్రదించడం, వారితో కలిసి పనులు చెయ్యాలి. ట్రాఫిక్ రూల్స్ పాటించాలి. సాటి వారిని పాటించేలాగా సానుకూ లంగా చెప్పాలి. బయట కనిపించే సమస్యలకు స్పందిం చడం, అయా సంస్థలకు ఫిర్యాదులు చెయ్యగలగాలి. సహచరులకు, స్నేహితులకు భాధ్యతను గుర్తుచేస్తు వుండాలి. సమాజంలో నేరుగా ముడిపడిన సమస్యలకు అందరిని కలుపు కుంటూ, కలిసి స్పందించడం చాలా ముఖ్యం. ప్రకృతి వనరులను కాపాడే ప్రయత్నాలు, వాటి పైన విశ్లేషణలు ఆవశ్యకత అవసరం. ప్రకృతిని కాపా డుకుంటే, జీవనాన్ని కాపాడినట్టే.

**సామాజిక మాధ్యమాలలో భాధ్యత :**

నేడు సామాజిక మాధ్యమం చాలా కీలకపాత్ర పోషిస్తుంది. ఇక్కడ ఎంత దుష్ప్రచారం జరుగుతుందో, అంతకన్నా ఎక్కువ మంచి విషయాలు తెలుస్తున్నాయి. సమస్యలు, ఎక్కువ విషయాలు ఇక్కడ త్వరగా తెలుసు కోవచ్చు. తీర్చే పరిష్కారాలు పొందవచ్చు. ఈ మాధ్యమం ఎంత మంచిగా ఉపయోగిస్తే, అంతా మంచి ఫలితాలు చూడగలరు. ఇక్కడ స్పందించే విధానం, విషయ జ్ఞానం వల్ల మీ మాటకు విలువ పెరుగుతుంది. ప్రత్యర్థి వ్యంగ్య వ్యాఖ్యానానికి సహనంతో కూడిన బాధ్యతాయుతమైన బాష వాడగలిగితే చాలు.అదే మీ మాటకు, వ్యక్తిత్వానికి విలువ. భాధ్యత గల పౌరుడి స్పందన. సమయాలకు పరి ష్కారాలు, పరిష్కార మార్గాలు ఇక్కడ అడిగి తెలుసు కోవచ్చు. సహాయం, సానుభూతి ఇక్కడ మెండు. మాధ్య మం ఉపయోగించుకుంటూ, బయట జరిగే అన్యాయాల మీద, నాణ్యతా ప్రమాణాల మీద, హక్కుల ఉల్లంఘన మీద స్పందించటం వల్ల ఎక్కువ మందికి తక్కువ సమయంలో తెలియచేయవచ్చు. సమస్య తీవ్రత తెలియ జేయవచ్చు. దుర్భాషాలకు, దూషణలకు దూరంగా వుంటూ, విషయజ్ఞానం పెంచుకోవాలి. పంచుకోవాలి. సలహాలు, సూచనలు స్వాగతించాలి. మనోబలంతో సమ స్యలపై ప్రశ్నలను సంధించాలి. ఇక్కడ సన్నిహితులు, ఒకే ఊరి వారైతే, వారాంతాలు, మాసానికి ఒక్కసారి కలుసు కుని సమస్యలపై చర్చ, పరిష్కార మార్గాలు చేస్తుంటే ఎన్నో అభివృద్ధి పనులు చేయగలరు.

దేశాభివృద్ధి, దేశపౌరుల ఆలోచనలు, ఆశ యాలు, ఆదర్శాలతో ముడిపడి వున్నాయి.దేశ సంక్షేమం కోరుకోవడం, ఆవేదన చెందటం, అన్యాయల మీద వ్యతిరే కత చూపడం మాత్రమే కాదు. పౌరుడిగా బాధ్యతలను నిర్వహించాలి. ఇంటిని భాధ్యతగా తీసుకుంటే ఇల్లు చక్క బడుతుంది. ప్రాంతాన్ని తీసుకుంటే ప్రాంతం బాగుపడు తుంది. ప్రాంతాలు, జిల్లాలు, రాష్ట్రాల సమూహామే దేశ మంటే. ఇంటి భాధ్యత ఒక్క ఇంటికి ఆనందం. దేశం బాధ్యత ఎన్నో ఇళ్ళకు అవసరం. దేశ బాధ్యత తీసుకున్న వారికి తృప్తి. అభివృద్ధిలో ఎవరివంతు వారు కృషి చేయాలి. దేశం అందరిదీ. బాధ్యత అందరికీ.దేశ భవిష్య త్తు మన అందరి చేతుల్లో, మనచేతిలో, నీ చేతిలో ఉంది. నీ బాధ్యత నువ్వు తీసుకో…

**చట్టాలపై బాధ్యత :**

దేశంలో చాలా సమస్యలు పరిష్కారం కాకపో వడానికి, మన చట్టాలు అమలు చెయ్యటం లో జాప్యం, చట్టాల పై అవగాహన లోపం. చట్టాలు మీద అవగాహన చదువుకున్నవారు తెచ్చుకోవాలి. చట్టాలు ప్రాముఖ్యత సాధారణ ప్రజలకు తెలియజేయాలి. చట్టాలను సక్ర మంగా అమలు చేసే ప్రయత్నం అందరితో కలిసి చేయా లి. నేటి వ్యవస్థకు చట్టం వల్లే ఎంతో న్యాయం జరు గుతుంది. చట్టాలను సరైన విధంగా అమలు చేయా టంలోనే మన వ్యవస్థలో మార్పు చూడవచ్చు. మార్పు కోరుకునే ప్రతి పౌరుడు చట్టాన్ని గౌరవించాలి, న్యాయం గా జీవించాలి.

నిన్నుగన్న అమ్మ ఋణం, అమ్మని గన్న భరతమాత ఋణం తీర్చుకో ఓ దేశపౌరుడా…

**"లక్ష్యం పై ఉన్నంత శ్రద్ధాశక్తుల్ని లక్ష్యసాధనలో సైతం చూపించాలి. విజయ రహస్యమంతా ఇదే."**

By
బడేటి. రాధిక
ట్విట్టర్ ఐడి : @BTelugammayi

(మొదటిపేజీ తరువాయి)

## పనికిమాలిన మంత్రి వెల్లంపల్లి

నియోజకవర్గ అభివృద్ధికి మూడు సంవత్స రాలుగా గాలికొదిలేశారని కేవలం అవినీతి సంపాదన మాత్రమే ప్రేమించారని అందుకే నియోజకవర్గ ప్రజలు మంత్రిని ప్రశ్నిస్తున్నారని, నెహ్రూ బొమ్మ సెంటర్ నుంచి చిట్టి నగర్ వరకు ప్రధాన రహదారి కూడా నిర్మించలేక పోయారని, మున్సిరా?ను గాలికి వదిలేశారని, అమ్మవారి దేవాలయ అభివృద్ధికి 70 కోట్ల రూపాయల నిధులను మం జూరు చేశామని అబద్ధపు ప్రకటనలు జారీ చేస్తూ ఇంత వరకు ఒక్క రూపాయి కూడా అమ్మవారి ఆలయ ఖాతాకు జమ చేయలేకపోయారని, రేషన్ కార్డులు, పెన్షన్లు రద్దు చేసినందుకా, లేక పన్నులు పెంచి ప్రజలపై భారాలు మోపేందుకా లేక నాలుగు సంవత్సరాల క్రితం టిడ్కో ఇళ్ల కోసం చెల్లించిన సామాన్యులకు ఇంతవరకు ఒక్క ఇల్లు కూడా మంజూరు చేయించనందుకు మిమ్మల్ని మంత్రి పనికొచ్చే మంత్రి అంటారా లేఖ పనికిమాలిన మంత్రి అంటారో మీరే సమాధానం చెప్పాలన్నారు. రాబోయే రోజుల్లో మంత్రిగా పని చేసిన శ్రీనివాస్‌కి ప్రజల డిపాజిట్లు కూడా దక్కనియకుండా బుద్ధి చెబుతారన్నారు.

## పార్టీలోకి భారీగా చేరికలు

జనసేన పార్టీ సిద్ధాంతాలు, పవన్ కళ్యాణ్ ఆశయా లను వివరిస్తూ ప్రజల్లోకి బలంగా తీసుకెళ్లాలని కోరారు. ఈ కార్యక్రమంలో జిల్లా ఉపాధ్యక్షులు అంకె ఈశ్వరయ్య, ప్రధాన కార్యదర్శులు నాగే ంద్ర, రాష్ట్రాడు నియోజకవర్గ ఇంచార్జ్ సాకే పవన్ కుమార్, కార్యదర్శులు ఇంద్ల కిరణ్ కుమార్, సం యుక్త కార్యదర్శి విజయ్ కుమార్, నాయకులు జక్కిరెడ్డి ఆదినారాయణ, కార్యకర్తలు పాల్గొన్నారు.

మడకశిర మండలంలో

## యువకులు జనసేన పార్టీలోకి చేరికలు



మడకశిర (అనంతపురం) : మడకశిర మండలం అమిదాలగొంది పంచాయతీ నుండి 35 మంది యువకులు జనసేన పార్టీలోకి చేరారు. పల్లెపల్లెలో జనసేన పార్టీ జెండా రెపరెపలాడాలనే నెపంతో పార్టీలోకి చేరికల మీద దృష్టి పెట్టామని మండల అధ్యక్షుడు టి.శివాజీ అన్నారు. ఆయన మాట్లాడుతూ పార్టీ బలోపేతం దిశగా మడకశిర మండలంలోని అన్ని పంచాయతీలో 2024వ సంవత్సరంలో జనసేన పార్టీ జెండా ఎగిరే దిశగా కృషి చేస్తున్నామన్నారు. అధినేత పవన్ కళ్యాణ్ సీఎం అయ్యేంతవరకు కష్టపడి గెలుపే ధ్యేయంగా ప్రతి జన సైనికుడు పోరాడాలని కొత్తగా పార్టీలోకి చేరిన వారికి సూచించారు. ఈ కార్యక్రమంలో మండల కమిటీ సభ్యులు జనసైనికులు పాల్గొన్నారు.

# విచిత్ర ధోరణి... కపట మనస్తత్వం... సీఎం జగన్ రెడ్డిది

(మొదటిపేజీ తరువాయి)

విషయంలోనూ కించపరచేలా వ్యవహరించారు. కాబట్టే ఉద్యోగ సంఘాలు రోడ్డు మీదకు వచ్చా యన్నారు. సర్వశాఖలు అప్పగించిన ఓ మహాసల హాదారుడు ఆధ్వర్యంలోనూ చర్చలు జరిగాయని వ్యాఖ్యానించారు. ప్రభుత్వం తరపున మీడియాతో ఆయనే మాట్లాడతారన్నారు. సినిమా టిక్కెట్ల కోసం కేటాయించిన సమయాన్ని అమరావతి రైతుల కోసం, గోతులమయంగా మారిన రహదారుల కోసం, రోడ్డెక్కిన రైతాంగం కోసం ఎందుకు కేటా యించడం లేదని నిలదీశారు. శుక్రవారం మధ్యా హ్నం మంగళగిరిలోని జనసేన పార్టీ రాష్ట్ర కార్యాల యంలో మీడియా సమావేశం నిర్వహించారు. ఈ సందర్భంగా మనోహర్ మాట్లాడుతూ "నిన్న సినీ ప్రముఖుల్ని పిలిపించి ముఖ్యమంత్రి పబ్లిసిటీ ఎక్సర్ సైజ్ చేశారు. మీకు నిజమైన చిత్తశుద్ధి ఉంటే రాష్ట్రాన్ని అభివృద్ధి చేయాలనుకుంటే పొరు గు రాష్ట్రాలను చూసి నేర్చుకోవాలి. నిన్నటి రోజున సినీ ప్రముఖుల్ని ముఖ్యమంత్రి నివాసానికి పిలిపిం చారు. మనది చాలా టాలెంట్ కలిగిన ఇండస్ట్రీ. ఎంతోమంది జీవితాలను ప్రభావితం చేసిన వ్యక్తు లు వారు. యువకులు ఒక హీరోని చూసి మన ప్రయాణం ఇలా ఉండాలి అని మారిన పరిస్థితులు ఉన్నాయి. ఈ సందర్భంగా లోపల జరిగిన కొన్ని సంభాషణలు వింటుంటే చాలా బాధ కలుగుతోందన్నారు.

**అమరావతి రైతులతోనూ మాట్లాడవచ్చు కదా**

టాలెంట్ ఉన్న వ్యక్తుల్ని మీరు పిలిచి విశాఖలో ఏర్పాటు చేసుకుందాం రండి అన్నప్పుడు మీకు అమరావతి గుర్తుకు రాలేదా? అమరావతి సమస్య సమస్య కాదా? పక్కనే ఉన్న రైతుల్ని పిలిపించుకుని రాజధాని సమస్యపై మాట్లాడలేరా? ఇక్కడా చాలా మంది పెద్దలు ఉన్నారు. చాలా మంది త్యాగాలు చేశారు. అటువంటి వ్యక్తుల్ని ఎందుకు ఆహ్వానించ లేదు. ఎందుకు సమస్య పరిష్కారం కోసం ప్రయత్ని ంచలేదు. ఇది కేవలం ఈ ముఖ్యమంత్రి పని తీరు. సొంత పబ్లిసిటీ కోసం వ్యవస్థలని దుర్వినియోగం చేస్తూ, అక్కడ ఉన్న పెద్ద మనుషుల్ని లొంగ దీసు కుని, భయపెట్టి సమస్య పరిష్కారం నేనే చేస్తాను, నా దగ్గరకు వచ్చి మీరు పూర్తి స్థాయిలో తగ్గాలి అన్న మెసేజ్ తీసుకువెళ్తున్నారు. ఆయనేదో మహా రాజులా... అంతా ఆయన చేతుల మీదుగా జరిగి నట్టు చిత్రిస్తున్నారు. జరుగుతున్న పరిస్థితులు చూస్తే బాధ కలిగిస్తోంది. ఇండస్ట్రీలో డిస్ట్రిబ్యూటర్లు లేరా? ఎగ్జిబిటర్లు లేరా? థియేటర్ యజమానులు లేరా? ఎందుకు మీరు వాళ్లతో కూర్చొని చర్చించ లేదు. ఎందుకు క్షేత్ర స్థాయిల్లో జరుగుతున్న మీటిం గుల్లో మీరు పాలుపంచుకోలేదు. ముఖ్యమంత్రి కేవలం హీరోలతోనే కూర్చుంటారా? మిగిలిన వాళ్లను కూడా పిలిపించి మాట్లాడరా? ఎం దుకు మీరు ఈ పబ్లిసిటీ ఎక్సర్ సైజులు చేస్తున్నారు. ముఖ్యమంత్రి ధోరణి యువతను నిరాశపరుస్తోంది మార్పు కోసం ఎదురు చూస్తున్న యువతను నిరాశ పర్చే ధోరణిని ఈ ప్రభుత్వం అవలంబిస్తోంది. ఇసు క పాలసీ గురించి ముఖ్యమంత్రి మాట్లాడుతు న్నారా? విద్య, వైద్యపరమైన సమస్యల గురించి చర్చించారా? అన్నింటికన్నా ప్రధాన సమస్యగా సినిమా టిక్కెట్ల వ్యవహారాన్ని చిత్రించి హడావిడిగా అందర్నీ పిలిపించుకుని సమస్య పరిష్కారం నా చేతుల మీదుగా జరగాల్సిందే అంటున్నారు. పరిపా లన అందరికీ సమానంగా జరగాలి. సామాన్యుడు ముఖ్యమంత్రి కార్యాలయానికి వెళ్లి అర్జీ ఇస్తే కార్యాలయం ఏ విధంగా స్పందిస్తోంది? ఆరోగ్యశ్రీ కి సంబంధించి లక్షల మందికి వైద్య సదుపాయం అందించాల్సిన పరిస్థితుల్లో మీ కార్యాలయం ఎం దుకు పని చేయడం లేదు? ముఖ్యమంత్రి సహాయ నిధిలో రూ.వందల కోట్ల స్కామ్ ఎందుకు జరిగి ంది? బాధ్యులు ఎవరు అని జనసేన ప్రశ్నిస్తోంది.

**అందర్నీ కించపరచడమే ప్రభుత్వ అజెండా**

దాదాపు మూడు సంవత్సరాల నుంచి ఆంధ్రప్రదేశ్ రాష్ట్రంలో భారీ మెజారిటీతో వచ్చిన ప్రభుత్వం ప్రజలపక్షాన, రైతులపక్షాన, సామాన్యుల పక్షాన నిలచి మంచి పాలన అందిస్తారని అంతా ఎదురు చూశారు. అలా జరగలేదు. సమస్య సృష్టించడంలో ముఖ్యమంత్రే ప్రధాన కారకుడు. సమస్యల పరిష్కారం కోసం అనేక మంది సలహాదారుల్ని ఏర్పాటు చేసుకున్నారు. మంత్రుల్ని పెట్టుకున్నారు. అధికారుల్ని తనతో పెట్టుకున్నారు. అంతిమంగా సమస్య పరిష్కరించరు... అందరినీ కించపరిచే విధంగా వ్యవహరించడమే ఈ ప్రభుత్వం విధానం. ప్రభుత్వ ఉద్యోగులకు సంబంధించిన సమస్యలు వైసీపీ ప్రభుత్వం సృష్టించడం వల్లే వచ్చాయి. సర్వ శాఖల్నీ కలిగిన ఒక మహా సలహాదారు ఆయన ఆధ్వర్యంలోనే అన్ని చర్చలు జరిగాయి. ప్రభుత్వం అంటే అధికారులు, ఉద్యోగులతో కలిసి పని చేసు కోవాలి. క్షేత్ర స్థాయిలో పాలసీలు, ముఖ్యమంత్రి ఆలోచనలు, పరిపాలన అన్నీ కింద స్థాయి వరకు వెళ్లడంలో ఉద్యోగులు భాగస్వాములని మీకు తెలి యలేదా? రెండు నెలలుగా వారిని హింసించి, కించపరిచారు.

**రైతు భరోసా కేంద్రాలు పెద్ద స్కామ్**

రైతుల విషయంలోనూ ఇదే ధోరణి అవలంభి స్తున్నారు. యూరియా సరఫరా లేక సాగు కోసం రైతులు రోడ్డు మీదకు రావాల్సిన పరిస్థితి ఎందు కొచ్చింది? రైతు భరోసా కేంద్రాలు అనేవి పెద్ద స్కామ్. ఒక దళారీ వ్యవస్థను ఏర్పాటు చేసుకుని దాన్ని అడ్డుపెట్టుకుని ప్రతి గ్రామంలో విత్తనాల సరఫరా నుంచి ధాన్యం కొనుగోళ్ల వరకు ఎక్కడికీ వెళ్లనవరం లేదన్న ముఖ్యమంత్రి ఎందుకు యూరి యా కోసం రైతులు రోడ్డెక్కే పరిస్థితి తీసుకు వచ్చారు. గుండెల మీద చెయ్యేసుకుని నిజాయతీగా చెప్పండి... యూరియా సరఫరా చేస్తే రైతులు ఎం దుకు ఆర్.బి.కె.ల దగ్గర ధర్నాలు చేయాల్సిన పరి స్థితి వచ్చింది? అధికారులతో స్టేట్మెంట్లు ఇప్పించి ఎక్కడా కొరత లేదు అద్భుతంగా ఉందని చెప్పిస్తే అది నిజం అయిపోతుందా?

**రాష్ట్రంలో మనకి సమస్యలు చాలా ఉన్నాయి...**

నిజాయతీగా, బాధ్యతగా పనిచేస్తే పరిష్కారం అయ్యేవి. ఈ రోజుకీ పోలవరం కసం ఎదురు చూస్తున్నాం. ఆర్థిక వనరులు సరిగా లేవు. వైసీపీ ప్రభుత్వం కేంద్రంతో బలంగా మాట్లాడి అధికంగా నిధులను ఎందుకు తీసుకురాలేకపోతోంది. దీన్ని కచ్చితంగా ప్రశ్నిస్తున్నాం. ముఖ్యమంత్రి కపట మనస్తత్వం వల్ల రాష్ట్రం తీవ్రంగా నష్టపోతోంది. ఆయన్న మాట్లాడే ఏ అంశంలోనూ నిజాయతీ లేదు. ప్రజల ముందుకు రారు. మూడేళ్లలో ఒక ప్రెస్ మీట్ కూడా ఏర్పాటు చేయలేని ముఖ్యమంత్రి జగ న్ రెడ్డి మాత్రమేనని అన్నారు. ఎందుకు పరిపాలన చేయలేకపోతున్నారంటే ఆయన ధోరణే కారణం.

**అందరికీ ఉపాధి బాగుండాలన్నదే పవన్ కళ్యాణ్ ఆలోచన**

టిడ్కో గృహాల గురించి, లే అవుట్లు చేసిన జగనన్న కాలనీలను పరిశీలించేందుకు త్వరలో క్షేత్ర స్థాయి లో పర్యటించబోతున్నాం. ఒక ఉద్యమ స్ఫూర్తితో ప్రజలకు మేలు జరిగేలా సామాన్యుడికి అందు బాటులో ఉండే విధంగా జనసేన పార్టీ, పవన్ కళ్యాణ్ నాయకత్వంలో ముందుకు తీసుకువెళు ంది. పవన్ కళ్యాణ్ కోట్లు వదులుకోవడానికి కూడా వెనుకాడని మనిషి. సమస్యను దృష్టిలో పెట్టుకుని ఇండస్ట్రీ కోసం అందరికీ ఉపాధి బాగుండాలన్న పెద్ద మనసుతోనే ఆయన మాట్లా డారు. వ్యక్తిగత లబ్ధి కోసం ఏ రోజు ఆయన మాట్లాడరు. రాష్ట్ర ప్రజల కోసం, రాష్ట్ర అభివృద్ధి కోసం మాత్రమే ఆయన నిలబడతారు" అన్నారు. ఈ మీడియా సమావేశంలో ప్రధాన కార్యదర్శి బొన బోయిన శ్రీనివాస్ యాదవ్, కార్యక్రమాల నిర్వ హణ విభాగం చైర్మన్ కళ్యాణం శివశ్రీనివాస్, చేనేత వికాస విభాగం చైర్మన్ చిల్లప అధ్యక్షులు పోతిన వెంకట మహేష్, రాష్ట్ర కార్యదర్శులు నయూబ్ కమాల్, అమ్మిశెట్టి వాసు, బేతపూడి విజయ్ శేఖర్ తదితరులు పాల్గొన్నారు.

# మహిళలపై దాడి చేయాలంటే భయపడే చట్టాలు తీసుకురావాలి

**పాలవలస యశస్వి**




**విజయనగరం (జనస్వరం) :** మహిళలపై దాడు లు, అకృత్యాలు రాష్ట్రంలో విరివిగా జరుగుతున్నా దిశా చట్టం వలన మహిళలకు ఉపయోగంగా లేదని ప్రముఖ హైకోర్టు లాయర్, రాష్ట్ర జనసేన పార్టీ ప్రధాన కార్యదర్శి పాలవలస యశస్వి అన్నారు. ఆదివారం ఉదయం జనసేన పార్టీ కార్యా లయంలో దిశా చట్టం పైన మరియు మహిళలకు జరుగుతున్న దాడులు, అన్యాయాలపై వివిధ మహిళా సంఘాలతోను, ప్రజా, రాజకీయ మహిళా విభాగాల నేతలతో చర్చావేదికను నిర్వహించారు. ఈ సందర్భంగా ఆమె మాట్లాడుతూ రాష్ట్రంలో మహిళలపై జరుగుతున్న దాడులు,అకృత్యాలు, రోజురోజుకి పెరుగుతున్నా రాష్ట్ర ప్రభుత్వం ప్రవేశ పెట్టిన దిశా చట్టంవల్ల మహిళలకు ఉపయోగంగా లేదని, రాష్ట్రంలో ఎంతమంది మహిళలకు న్యాయం జరుగుతుందని ప్రశ్నించారు? మహిళ లపై దాడిచేయాలన్నా, మహిళ పైన చేయివేయా లన్నా భయపడే కఠినతరమైన చట్టాలు ప్రభుత్వాలు అమలు చేయాలన్నారు. అలాగే ఈ దిశా చట్టంలో ఉన్న లోపాలను సవరించి కఠినచట్టం అలులోకి తీసుకొచ్చే చర్యలు తీసుకోవాలని రాష్ట్ర ప్రభుత్వాన్ని డిమాండ్ చేశారు. ఈ కార్యక్రమంలో జనసేన పార్టీ ఝాన్సీ వీరమహిళ తుమ్మి లక్ష్మీరాజ్ అధ్యక్ష తన జరిగిన ఈసమావేశంలో లోక్ సత్తా పార్టీ నుండి పద్మావతి, జనసేన నుండి మాతా గాయిత్రి, దిశా వేల్ఫేర్ అసోసియేషన్ గిరిజ, సి.పి.ఎం.పార్టీ నుండి జగదాంబ, వెంకటలక్ష్మి, వరలక్ష్మి, నీరజ మరియు స్వచ్ఛంద సంస్థ ప్రతినిధులు పలురకాల సూచనలు, సలహాలు ఇస్తూ చర్చల్లో పాల్గొన్నారు.

## నాలోస్వరం

# ఏపీలో నిరుద్యోగ పర్వం

ఒక రాష్ట్ర పురోగతిని, అభివృద్ధిని అంచనా వేసే విషయాల్లో ముఖ్యమైనవి పేదరికం, యువత మొదలైనవి. అత్యధిక సంఖ్య లో యువత ఉన్న రాష్ట్రాల్లో వారి ఆర్థిక పురోగతి మీద ఆ రాష్ట్ర ఆర్థిక వ్యవస్థ పరోక్షంగా ఆధార పడి ఉంటుంది. కానీ దీనికి నిరుద్యోగం పెద్ద అడ్డంకి. నిరుద్యోగం అనేది నైపుణ్యం, ప్రతిభావం తులైన వ్యక్తులు ఉద్యోగం చేయాలనుకున్నా అవకాశాలు లేని పరి స్థితి. కానీ అనేక కారణాల వల్ల సరైన ఉద్యోగం దొరకడం లేదు. నిరుద్యోగం అంటే ఏమిటో ఇప్పుడు మనకు తెలుసు కానీ నిరుద్యోగం అంటే వ్యక్తికి ఉద్యోగం లేదని మాత్రమే కాదు, నిరుద్యోగం వారి నైపుణ్యానికి సరిపడ హోదాలో కాకుండా తక్కువ హోదాలో పని చేసే వాళ్లని కూడా నిరుద్యోగులుగానే చూడాలి. వివిధ రకాల నిరు ద్యోగులలో శాశ్వత ఉద్యోగం లేకపోవడం, కాలానుగుణ నిరుద్యోగం, సాంకేతిక నిరుద్యోగం, నిర్మాణాత్మక నిరుద్యోగం లాంటివి ఉన్నాయి. అంతేకాకుండా, కొన్ని ఇతర నిరుద్యోగాలు: దీర్ఘకాలిక నిరుద్యో గం మరియు సాధారణ నిరుద్యోగం అన్నింటికంటే మించి, అభివృద్ధిలో వెనకబడిన రాష్ట్రాల్లో ఎక్కువ మంది నిరుద్యోగులుగా ఉండటానికి చాలా కారణాలు ఉన్నాయి. వీటిలో కొన్ని జనాభా పెరుగుదల, కుం టుపడిన ఆర్థికాభివృద్ధి, కాలానుగుణ వృత్తి, కుటీర పరిశ్రమల పత నం. పలు రాష్ట్రాల్లో నిరుద్యోగానికి ఇవి ప్రధాన కారణాలు. దానికి తోడు ప్రభుత్వం దీనిని కఠినంగా పరిగణించి శాశ్వత పరిష్కారం వెతకకుండా, దీనిని కూడా ఒక ఎన్నికల పరికరంలానే భావించడం. ఇవన్నీ ఇలాగే కొనసాగితే నిరు ద్యోగం ప్రధాన సమస్యగా మారు తుంది. ఇది కాకుండా, పేదరికం పెరుగుదల, నేరాల సంఖ్య పెరుగు దల, శ్రమ దోపిడీ, రాజకీయ అస్థిరత, మానసిక ఆరోగ్యం మరియు నైపుణ్యాల నష్టం వంటి ఆర్థిక వ్యవస్థలో కొన్ని విషయాలు నిరుద్యోగానికి ఆజ్యం పోస్తాయి. ఇక మన రాష్ట్ర పరిస్థితికి వస్తే ఆంధ్రప్రదేశ్ ప్రభుత్వ ఆర్థిక నిర్వహణ రెండేళ్ల నుంచి చర్చనీయాం శంగానే ఉంది. పరిస్థితి తాజాగా అదుపు తప్పిపోయిందన్న అభిప్రా యం ఆర్థిక శాఖ అధికారుల్లోనూ బలంగా ఉంది. ఈ ఆర్థిక సంవ త్సరం తొలి ఆరు నెలల్లోనే బడ్జెట్ అంచనాలకు మించి ఆర్థిక లోటు ఏకంగా 662 శాతం అధికంగా నమోదైంది. అది అసాధారణం. ఇలాంటి పరిస్థితిల్లో వ్యవస్థ కుప్పకూలడం మినహా ఎలాంటి పరిస్థితు ల్లోనూ మళ్లీ నిలబెట్టే అవకాశం ఉండదని ఆర్థిక నిపుణులు విశ్లేషిస్తు న్నారు. ఇదిలా ఉంటే, మూలిగే నక్క మీద తాటికాయ పడినట్టు రాష్ట్ర ప్రభుత్వ ఏకపక్ష ధోరణి నిర్ణయాలతో రాష్ట్రానికి ఏ పరిశ్రమలు రావడానికి మొగ్గు చూపట్లేదు. 75% లోకల్ యువతకు ఉద్యోగం లాంటి నిర్ణయాలు మంచివే అయినా పరిశ్రమలు వాటిని స్వీకరించే పరిస్థితులు లేవు. పరిశ్రమలు రాకపోగా, ఏటా 6 వేల పోలీసు ఉద్యోగాలు, పాతిక వేల టీచర్ పోస్టులు ఇస్తాను అంటూ పాద యాత్రలో చెప్పిన ముఖ్యమంత్రి దాని ఊసే ఎత్తడంలేదు.. మెగా డి.ఎస్సీ లేదు, పోలీసు ఉద్యోగాల భర్తీ లేదు. గ్రూప్ 1, గ్రూప్ 2 ఉద్యోగాల నోటిఫి కేషన్లు రావడం లేదు. ప్రభుత్వం ఏర్పాటు చేసిన మొదటి సంవత్సరం "పండగకి కొత్త అల్లుడు" అన్న చందంలో భారీగా ప్రచారంలో చేసుకుని ఇచ్చిన ఉద్యోగాలు ఇప్పుడు అందరూ మెల్లగా విరమణ చేస్తున్నారు. గత ముఖ్యమంత్రి పాలనలో రాష్ట్ర నిరుద్యోగం 20% గా నమోదు కాగా, ఈ సచివాలయాలు లాంటి ఉద్యోగాలతో వాటిని ఉద్యోగం అని చెప్పి దాన్ని 3% కి తీసుకొచ్చారు. కానీ అదే ముఖ్యమంత్రి జీతాలు పెంచమంటే ఇవి ఉద్యోగాలు కాదు సేవ, మీకిచ్చేది జీతం కాదు – సేవాభృతి అనడం అతిశ యోక్తి. దీని ప్రకారం మన రాష్ట్ర నిరుద్యోగ రేటు ఇంకా ఆ 20% అనే చెప్పొచ్చు. పరిపాలనలోకి వచ్చిన రెండేళ్ల తరవాత 10 వేల ఉద్యోగాలతో క్యాలెండర్ వేశారు.

అవి ఇప్పటికీ భర్తీ కాలేదు. నిరాశ నిస్పృహలతో నిరుద్యోగ యువత ఆందోళన చెందుతున్నారు. అధికారంలోకి వచ్చేందుకు హామీలు ఇచ్చారు. ఇప్పుడు వాటిని నెరవేర్చడం మరచిపోయారు. తమకు ఉద్యోగాలు ఏవి అంటూ కలెక్టరేట్ల దగ్గరకు వెళ్ళి యువత అడిగితే లాఠీ ఛార్జీలు చేయించి అరెస్టులు చేయిస్తున్నారు. రాష్ట్రంలో మొత్తంగా సుమారు 30 లక్షల మంది నిరుద్యోగులు ఉన్నారు. చివరి సారిగా ఇచ్చిన జాబ్ క్యాలెండర్ ప్రకారం మొత్తం భర్తీ చెయ్యాల్సిన ఉద్యోగాలు 2లక్షల పై చిలుకు కాగా అందులో పేరుకి సుమారుగా 1000 ఉద్యోగాలకు నోటిఫికేషన్ ఇచ్చి చేతులు దులుపుకున్నారు. ఇదే కాకుండా రిటైర్మెంట్ 62 ఏళ్ళకి పెంచి యువత ఆశలని మట్టి పాలు చేశారు. ఇది ఇలాగే సాగితే దొంగతనాలు, నేరాలు పెరిగే అవకాశం చాలా ఉంటుంది అని గణాంకాలు చెప్తున్నాయి. ప్రభుత్వం నిరుద్యోగ యువతని రాజకీయపరంగా వాడుకోకుండా ఇచ్చిన మాట మీద నిలబడుతుంది అని ఆశిద్దాం.

## కళ్యాణదుర్గంలో జనసేన పార్టీలోకి చేరికలు



**అనంతపురం (జనస్వరం) :** జనసేనపార్టీ అధ్యక్షులు పవన్ కళ్యాణ్ ఆశయాలు నచ్చి కళ్యాణదుర్గం మండలంలోని పులికల్లు, ఇట్లంపల్లి గ్రామాల్లో ఉన్న 20మంది పార్టీలోకి చేరారు. రాబోయే ఎన్నికల్లో కళ్యాణదుర్గం నియోజకవర్గంలో జనసేన పార్టీని ప్రజల్లోకి ఏ విధంగా తీసుకు వెళ్లాలో, ప్రజా సమస్యలు గుర్తించి వాటి పరిష్కారం కృషి చేయాలని పిలుపునిచ్చారు. యువతకు పెద్దపీట జనసేన పార్టీ వేస్తుందని యువత ద్వారానే సమాజంలో, రాజకీయాలలో అవినీతి ను నియంత్రించగలమని వివరించారు. అలాగే కళ్యాణదుర్గం పట్టణ కమిటీలు గురించి చర్చించారు. జనసేన నాయకులు మాట్లాడుతూ కొత్తగా పార్టీలోకి జాయిన్ అయిన వారు జనసేన పార్టీ సిద్ధాంతాలను, పవన్ కళ్యాణ్ ఆశయాలను ప్రజల్లోకి తీసుకెళ్లాలని కోరారు. ఈ సమావేశంలో జిల్లా కార్యదర్శి లక్ష్మి నరసయ్య, జిల్లా సంయుక్త కార్యదర్శి బాల్యం రాజేష్, మండల అధ్యక్షుడు షేక్ మొహిద్దిన్, జనసేన నాయకులు తదితరులు పాల్గొన్నారు.

## జనసేనపార్టీ ఆధ్వర్యంలో అన్నదాన కార్యక్రమం



**పెనుకొండ, (జనస్వరం) :** మండలంలోని దర్గా దగ్గర జనసేన పార్టీ పెనుకొండ నాయకులు బంగారం సహకారంతో దర్గా దగ్గర అన్నదానం చేశారు. ఈ కార్యక్రమంలో భాగంగా కన్వీనర్ మహేష్ మాట్లాడుతూ ఇలాంటి కార్యక్రమాలు మరెన్నో చేస్తూ పెనుకొండ మండలంలో జనసేన పార్టీ బలోపేతం కోసం తన శక్తి మేరకు కృషి చేస్తానని తెలియజేశారు. ఇలాంటి భాగ్యం కలిగించిన జనసేన పార్టీ అధ్యక్షులు పవన్ కళ్యాణ్‌కి, రాష్ట్ర ప్రధాన కార్యదర్శి చిలకం మధుసూదన్ రెడ్డికి, జిల్లా అధ్యక్షులు టి సి వరుణ్‌కి పెనుకొండ మండలం జనసైనికులకు ప్రత్యేక కృతజ్ఞతలు తెలియజేశారు. ఈ కార్యక్రమంలో పెనుకొండ నాయకులు కుమార్, వీర మహిళ శ్రీదేవి, లోకేష్, మంజునాథ్, సురేష్, విజయ్, నారాయణ పెనుకొండ మండల నాయకులు, కార్యకర్తలు పాల్గొనడం జరిగింది.

## ములకలచెరువులో జనసేన నాయకుల ఆత్మీయ సమావేశం

**చిత్తూరు (జనస్వరం) :** తంబళ్లపల్లె నియోజకవర్గం, ములకలచెరువు మండలంలో మండల అధ్యక్షుడు పోతులసాయినాథ్ ఆధ్వర్యంలో జనసైనికులతో ఆత్మీయ సమావేశం నిర్వహించారు. ఈ సమావేశంలో సాయినాథ్ మాట్లాడుతూ జనసేన పార్టీ అభివృద్ధికి అందరూ గ్రామ స్థాయిలో అందరూ కష్టపడాలని కోరారు. అదేవిధంగా మండల కమిటీ సభ్యులు ఎన్నిక, వారి విధులు భాధ్యతల గురించి వివరించారు. ఈ సమావేశంలో అధికార పార్టీ, టీడీపీకి సంబంధించిన 50 మంది జనసేన పార్టీలో చేరారు. కొత్తగా చేరిన వారికి జనసేనపార్టీ సిద్ధాంతాలను, పవన్ కళ్యాణ్ ఆశయాలను వివరిస్తూ, జనసేన పార్టీ గెలుపు ధ్యేయంగా ప్రజల్లోకి పార్టీని తీసుకెళ్లాలని కోరారు. ఈ కార్యక్రమంలో అక్షర హరిప్రసాద్, పూల శ్రీనివాసులు, మల్లెమ్ అనిలు, పూల రెడ్డి సురేష్, షోరూమ్ సూరి, చవల భానుప్రకాశ్, దేవేంద్ర, నాగరాజు, మధు, జనసేన సభ్యులు పాల్గొన్నారు.



# తాడేపల్లి మండలంలో జనసేనపార్టీ నాయకులు ఆత్మీయ సమావేశం



**తాడేపల్లి, (జనస్వరం) :** తాడేపల్లి కొలనుకొండ గ్రామంలో జనసేన పార్టీ తాడేపల్లి మండల అధ్యక్షుల సామల నాగేశ్వరరావు ఆధ్వర్యంలో మండల జనసేన పార్టీ ఆత్మీయ సమావేశం నిర్వహించారు. ఈ సమావేశంలో పార్టీ రాష్ట్ర కార్యదర్శి బేతపూడి విజయశేఖర్ అధ్యక్షత వహించగా ముఖ్యఅతిథిగా రాష్ట్ర చేనేత విభాగం ఛైర్మన్, మంగళగిరి నియోజకవర్గ ఇంచార్జ్ చిల్లపల్లి శ్రీనివాసరావు పాల్గొన్నారు. ఈ సందర్భంగా చిల్లపల్లి శ్రీనివాసరావు మాట్లాడుతూ జనసేన పార్టీ వచ్చే ఎన్నికల్లో గెలుపే లక్ష్యంతో పని చేయాలని పిలుపునిచ్చారు. వచ్చే ఎన్నికల్లో పవన్ కళ్యాణ్‌ని ముఖ్యమంత్రి గా చూడాలని ఆవిధంగా జనసేన పార్టీ నాయకులు కార్యకర్తలు కృషి చేయాలన్నారు. ప్రజా సమస్యల పరిష్కారం కోసం జనసేన పార్టీ పని చేస్తుందన్నారు. రాష్ట్రంలో ధృతరాష్ట్ర పాలన జరుగుతుందని ఈ పాలనకు చరమగీతం పాడ వలసిన సమయం వచ్చిందన్నారు. అలాగే పలువురు జనసేన పార్టీ నాయకులు మాట్లాడుతూ మంగళగిరి నియోజకవర్గంలో జనసేన పార్టీ బలోపేతానికి, వచ్చే ఎన్నికల్లో జనసేన పార్టీ తరపున చిల్లపల్లి శ్రీనివాసరావుని ఎమ్మెల్యేగా గెలిపించుకుంటామన్నారు. ఈ కార్యక్రమంలో రాష్ట్ర ఐటి విభాగం మెంబర్ చవ్వాకుల కోటేష్ బాబు, జనసేన పార్టీ జిల్లా కార్యదర్శి రావిరామా, జిల్లా సంయుక్త కార్యదర్శి బడే కోమలి, చేనేత వికాసం ప్రధాన కార్యదర్శి పర్వతం మధు, దుగ్గిరాల అధ్యక్షులు పసుపులేటి శ్రీనివాసరావు, ఈమని గ్రామ ఎంపీటీసీ అభ్యర్థి పసుపులేటి సాయి చైతన్య, సీనియర్ నాయకులు దాసరి శివనాగేంద్రం తదితరులు పాల్గొన్నారు.

## తెలంగాణలో జనంలోకి జనసేన పోస్టర్ ఆవిష్కరణ



**తెలంగాణ (జనస్వరం) :** జనసేన అధినేత పవన్ కళ్యాణ్ ఆశయలను ముందుకి తీసుకెళ్లే భాగంలో జనసేన పార్టీని బలంగా ప్రజల్లోకి తీసుకెళ్లాలని ఉమ్మడి వరంగల్ జిల్ల ఇంచార్జి ఆకుల సుమన్ పిలుపునిచ్చారు. ఈ మేరకు అయిన జనంలోకి జనసేన పోస్టర్ ఆవిష్కరించారు. ఈ సందర్భంగా అయన మాట్లాడుతూ రాష్ట్ర ప్రభుత్వం తెలంగాణకు ఇచ్చిన హామీలను ఒకటీ కూడా నెరవేర్చలేదు. ముఖ్యంగా వరంగల్ జిల్లాలో ఉన్న 12 నియోజకవర్గల ప్రజలను దారుణంగా మోసం చేసింది కేవలం ఎన్నికల కోసమే హామీలు ఇచ్చి తుంగలో తొక్కేసారు. ఎన్నికల ముందు హామీలు ఇవ్వడం ఆ తర్వాత విస్మరించడం రాష్ట్ర ప్రభుత్వానికి ఆనవాయితీగా మారిందన్నారు. రాబోయే ఎన్నికల్లో జనసేన పార్టీ తరపున ప్రజా సమస్యలపై బలంగా పోరాటం చేయాలని జిల్లా నాయకులకు కార్యకర్తలకు సూచించారు. ఈ కార్యక్రమంలో జనసేనపార్టీ గ్రేటర్ వరంగల్ అధ్యక్షులు బైరి వంశీ కృష్ణ, ఉపాఅధ్యక్షులు గడ్డం రాకేష్, సెక్రటరీ శేషాద్రి సందీప్, నర్సంపేట నియోజకవర్గం నాయకులు మేరుగు. శివకోటి యాదవ్, యువజన విభాగం ప్రధాన కార్యదర్శి చింత రమేష్ పాల్గొన్నారు.

## మండపేటలో అఖిలపక్షం సమావేశం జనసేనపార్టీ సంపూర్ణ మద్దతు



**తూర్పు గోదావరి (జనస్వరం) :** మండపేట నియోజకవర్గన్ని నూతనంగా రాజమహేంద్రవరంగా ఏర్పడే తూర్పుగోదావరి జిల్లాలో విలీనం చేయాలని డిమాండ్ చేస్తూ ఆదివారం స్థానిక రైస్ మిల్లర్లు అసోసియేషన్ హాల్లో అన్ని పార్టీలతో కలిసి అఖిలపక్షం సమావేశం నిర్వహించారు. ఈ సమావేశంలో మండపేట నియోజకవర్గ జనసేనపార్టీ ఇంచార్జ్ వేగుళ్ళ లీలాకృష్ణ పాల్గొన్నారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ ప్రజలంతా రాజమహేంద్రవరం జిల్లాలో మండపేట ఉండాలని కోరుతున్నారని పేర్కొన్నారు. ప్రజల మౌలిక అవసరాలను దృష్టిలో పెట్టుకొని జిల్లాల పునర్విభజన చేయాలన్నారు. ఇప్పటికే మండపేట నియోజకవర్గనికి సంబంధించిన అంశాలన్ని జనసేన అధినేత పవన్ కళ్యాణ్ దృష్టికి తీసుకెళ్ళమన్నారు. ఆయన తక్షణమే స్పందించి జిల్లాల పునర్విభజన ప్రక్రియలో అన్ని నియోజకవర్గాల ప్రాంత ప్రజలకు న్యాయం జరిగేలా కృషి చేస్తానని తెలిపారు. జనసేన సంపూర్ణ మద్దతు ఇస్తున్నట్లు, ఈ ఉద్యమానికి బాసటగా నిలుస్తోందని స్పష్టం చేశారు. అనంతరం వివిధ పార్టీలు నాయకులు, సంఘాల నాయకులు, తదితరులు తమ అభిప్రాయాలను వ్యక్తం చేశారు.

## ప్రజా సమస్యల పరిష్కారానికై ఒంగోలులో జనంలోకి జనసేన



**ఒంగోలు (జనస్వరం) :** ప్రజా సమస్యల పరిష్కారానికై జనసేన పార్టీ జనసైనికులు తలపెట్టిన జనంలోకి జనసేన అనే కార్యక్రమం ఒంగోలులోని 38, 39 డివిజన్లలో నిర్వహించారు. దీనిలో భాగంగా స్థానిక సమస్యల గురించి అక్కడ నివసించే ప్రజలను అడిగి తెలుసుకున్నారు. ముఖ్యంగా డివిజన్ లలో తాగు నీటి సమస్య ఎక్కువగా ఉందని నాలుగు రోజులకు ఒకసారి వాటర్ ట్యాంకర్ వస్తుందని వచ్చిన ఇంటికి ఐదు నుంచి పది బిందెలు మాత్రమే ఇస్తున్నారన్నారు. ఇంటి అవసరాలకు సరిపడా నీరు ఇవ్వడం లేదని కనీసం స్థానికంగా ఉన్న బోర్లు కూడా బాగు చేయడం లేదని వాపోయారు. సైడ్ కాలవలు కూడా లేక ఎక్కడ మురుగునీరు అక్కడే ఆగిపోయి నానా ఇబ్బందులు పడుతున్నామన్నారు. అంతేకాకుండా ఇంటి స్థలాలు కూడా ఇక్కడ వారికి లేవని సొంత ఇల్లు లేని పేదలమైన మేము ఇంటి అద్దె కూడా కట్టుకోలేని ఈ పరిస్థితుల్లో ఉన్నామని గతంలో చెల్లించిన 500 జి ప్లస్ త్రీ ఇళ్లను ఇప్పటివరకూ కేటాయించలేదని ఆవేదన వ్యక్తం చేశారు. ఈ కార్యక్రమంలో జనసైనికులు బండారు సురేష్, ఈదుపల్లి గిరి గౌరీశంకర్, గారా నారాయణ రత్నాకరం సాయి పర్చూరు సాయి, చాకిరి శీను, హరీష్, ఉంగరాల మోహిత్, వడ్డీ రాజేష్, హర్ష నాగరాజు, సుబ్బారావు, హరి పాల్గొన్నారు.

## కర్నాటకలో జనసైనికుల అన్నదాన కార్యక్రమం

కర్నాటక (జనస్వరం) : కర్నాటక రాష్ట్రంలోని చింతామణిలో చింతామణి ఆర్మి సేవా ట్రస్ట్ ఆధ్వర్యంలో జనసేన పార్టీ అధినేత పవన్ కళ్యాణ్ పేరు మీద పేదలకు అన్నదానం చేశారు. జనసైనికులు మాట్లాడుతూ రాష్ట్రం వేరైనా మాకు పవన్ కళ్యాణ్ ఆశయాలు, జనసేనపార్టీ సిద్ధాంతాలు ఆదర్శమన్నారు. భవిష్యత్తులో జనసేనాని పేరు మీద సేవా కార్యక్రమాలు చేస్తామన్నారు. ఈ కార్యక్రమంలో జనసెన పార్టీ నాయకులు రెడ్డి ఆర్ఆర్ (ప్రెసిడెంట్) గిడ్డు, గని, కుమార్, సునీల్, షాబు, ప్రవీణ్, సంతు, శివ, ప్రసన్న, హరి జనసైనికులు పాల్గొన్నారు



# ఎన్ లక్ష్మీ రెడ్డిపల్లి గ్రామానికి న్యాయం చేయండి

- సర్వరంగ సమగ్రాభివృద్ధి జరిగేటట్టు చర్యలు చేపట్టండి
- మండల అధికారులకు వినతిపత్రం అందజేత
- జనసేన ఇంచార్జ్ డాక్టర్ యుగంధర్ పొన్న




**గంగాధర నెల్లూరు, (జనస్వరం) :** మండలంలోని నెల్లేపల్లి గ్రామ పంచాయితీ పరిధిలోని ఎన్ లక్ష్మి రెడ్డి పల్లి గ్రామంలో నెలకొన్న సమస్యలపై మండల అధికారులను కలిసి జనసేన పార్టీ నియోజకవర్గ ఇంఛార్జ్ డాక్టర్ యుగంధర్ పొన్న వినతిపత్రం సమర్పించారు. కాలనీ ఏర్పాటు మొదలుకొని కాలువలు లేక కలుషితమై, నిత్యం బురదతో నిండి ఉన్నదని ఆవేదన వ్యక్తం చేశారు. ఈ సందర్భంగా మండల ప్రజా పరిషత్ సూపరిండెంట్ ను కలిసి వినతి పత్రం ఇచ్చారు. ఎన్నో సంవత్సరాలుగా మురుగు నీటి కాలువలు లేక ప్రజలు ఇబ్బంది పడుతున్నారని, డ్రైనేజీ కాలువలు ఏర్పాటు చేయాల్సిన అవసరం ఉందని కోరారు. మండల తహసీల్దార్ ని కలిసి, గ్రామానికి స్మశాన వాటికకు స్థలం మంజూరు చేయాలని కోరారు. తహసిల్దార్ సానుకూలంగా స్పందించి త్వరలోనే ఈ సమస్యకు పరిష్కారం చూపిస్తామని చెప్పారు. గంగాధర నెల్లూరు మండలం చైల్డ్ డెవలప్మెంట్ ప్రాజెక్ట్ అధికారిణిని కలిసి గ్రామానికి అంగన్వాడి భవనం నిర్మించాలని, వినతి పత్రం సమర్పించారు. ఈ సమస్యకు తగిన పరిష్కారం చూపుతానని హామీ ఇచ్చారు. ఎన్ లక్ష్మి రెడ్డి పల్లి గ్రామాన్ని పారిశుద్ధ్య రహిత గ్రామంగా మార్చాలని, ఈ గ్రామానికి న్యాయం చేయాలని కోరారు. మండల గౌరవ అధ్య క్షులు సురేష్ రెడ్డి, ప్రధాన కార్యదర్శి వెంకటాద్రి, సూర్య, జిల్లా సంయుక్త కార్యదర్శి రాఘవేంద్ర, మండల నాయకులు జిసన్, సురేష్, గజేంద్ర, చందు, దేవరాజులు, నివాస్, సుధాకర్, బూపాల్, హేమంత్, పాల్గొన్నారు.

## మర్రిపాడులో జనసేన పార్టీ జెండా ఆవిష్కరణ



**నెల్లూరు (జనస్వరం) :** ఆత్మకూరు నియోజకవర్గంలోని మర్రిపాడు మండలం, ఇసుక పల్లి గ్రామంలో డబ్బుకొట్టు నాగరాజు యాదవ్ ఆధ్వర్యంలో జనసేన పార్టీ జెండా ఆవిష్కరణ కార్యక్రమం నిర్వహించారు. ఈ సందర్భంగా వక్తలు మాట్లాడుతూ ప్రజల సమస్యలపై పోరాటంలో జనసేన పార్టీ ముందుంటుందని, జనసేనాని పవన్ కళ్యాణ్ ముఖ్యమంత్రి అయ్యే వరకు ప్రతి జనసైనికుడు అలుపెరగని పోరాటం చేయాలని పేర్కొన్నారు. ఈ సందర్భంగా మర్రిపాడు మండల కేంద్రం నుండి ఇసుక పల్లి గ్రామం వరకు బైక్ ర్యాలీ నిర్వహించారు. ఈ కార్యక్రమంలో నియోజకవర్గ జనసేన పార్టీ ఇన్చార్జ్ నలిశెట్టి శ్రీధర్, నెల్లూరు జిల్లా జనసేన పార్టీ నాయకులు కేతంరెడ్డి వినోద్ రెడ్డి, ఉయ్యాల ప్రవీణ్, శేఖర్ రెడ్డి, దాడి అజయ్, బొబ్బేపల్లి సురేష్, శ్రీపతి రాము, శిరీష రెడ్డి, ఇందిరా రెడ్డి, ఆలియా, ఆత్మకూరు నియోజకవర్గ జనసైనికులు, జనసేన నాయకులు పాల్గొన్నారు.

## యూరోపియన్ జనసేన టీం సహకారంతో తాగునీటి ప్లాంట్ ఏర్పాటు

**టెక్కలి (జనస్వరం) :** టెక్కలి నియోజక వర్గం సొంటి నూరు గ్రామంలో యూరోపియన్ జనసేన టీం వారి సహకారంతో టెక్కలి జనసేన ఇంచార్జ్ కణితి కిరణ్ ఆధ్వర్యంలో రెండు లక్షల యాభై వేల రూపాయలతో తాగునీటి ప్లాంట్ ను ఏర్పాటు చేశారు. తమ గత పర్యటన సందర్భంగా గ్రామ జనసేన నాయకుడు షణ్ముఖ మరియు గ్రామస్థులు తాము ప్రత్యేకంగా వేసవికాలంలో ఎదుర్కొంటున్న తాగునీటి సమస్యను, గ్రామంలో పెరుగుతున్న కిడ్నీ సమస్యలను కణితి కిరణ్ దృష్టికి తీసుకువచ్చారు. వెంటనే స్పందించిన కిరణ్ తమ యూరోపియన్ జనసేన వారికి ఈ విషయాన్ని తెలియజేయడంతో మంచి మనసుతో స్పందించిన యూరోపియన్ జనసేన బృందం జనసేన అదినేత పవన్ కళ్యాణ్ స్ఫూర్తితో రెండు లక్షల యాభై వేలు ఖర్చుతో రక్షిత మంచినీటి ప్లాంట్ ఏర్పాటు చేయించారు. ఈ రోజు ఈ ప్లాంట్ ప్రారంభోత్సవం సందర్భంగా గ్రామ పెద్దలు, గ్రామ జనసైనికులు పెద్ద ఎత్తున పాల్గొని పవన్ కళ్యాణ్‌కి, జనసేన పార్టీకి తమ ధన్యవాదాలు తెలిపారు. ఈ కార్యక్రమంలో టెక్కలి జనసేన నాయకులు షణ్ముఖ, రాంప్రసాద్, హరి, స్వాదీన్ పాల్గొన్నారు.



## "దిశా- చట్టం" పై చర్చా వేదిక




**విజయనగరం, (జనస్వరం) :** విజయనగరం జనసేన పార్టీ కార్యాలయంలో రాష్ట్ర ప్రధాన కార్యదర్శి పాలవలస యశస్వి ఆధ్వర్యంలో జనసేన వీరమహిళ తుమ్మి లక్ష్మీ రాజ్ అధ్యక్షతన మహిళా సంఘం అధ్యక్షులుతో "దిశా- చట్టం" పై చర్చా వేదికను ఏర్పాటు చేశారు. ఈ కార్యక్రమంలో భాగంగా పాలవలస యశస్వి మాట్లాడుతూ ఆంధ్రప్రదేశ్ రాష్ట్రంలో మహిళలపై జరుగుతున్న అకృత్యాలు, అఘాయిత్యాలు రోజురోజుకి పెచ్చరిల్లిపోతున్న తరుణంలో ఈ రాష్ట్ర ప్రభుత్వం ప్రవేశ పెట్టిన "దిశా" చట్టం వల్ల ఈ రాష్ట్రంలో ఎంతమంది మహిళలకు న్యాయం జరుగుతుందని ప్రశ్నించారు. అలాగే ఈ "దిశా" చట్టంలో ఉన్న లోపాలను సవరించి చట్టం అలులోకి తీసుకొచ్చే చర్యలు తీసుకోవాలని రాష్ట్ర ప్రభుత్వాన్ని డిమాండ్ చేశారు. ఈ కార్యక్రమంలో లోక్ సత్తా పార్టీ నుండి పద్మావతి, జనసేన నుండి మాతా గాయిత్రి, దిశా వేల్ఫేర్ అసోసియేన్ గిరిజ, సీపీఎం పార్టీ నుండి జగదాంబ, ఎస్.కోట నుండి వెంకటలక్ష్మి, విజయనగరం నుండి వరలక్ష్మి, నీరజ, స్వచ్ఛంద సంస్థ ప్రతనిధులు పలురకాల సూచనలు, సలహాలు ఇస్తూ చర్చలో పాల్గొన్నారు.

## ఓడీసీ మండలంలో జనసైనికుల ఆత్మీయ సమావేశం



**అనంతపురం (జనస్వరం) :** ఓడీసీ మండలం మహమ్మదాబాద్ క్రాస్‌లో స్థానిక స్కూల్ నందు జనసేన పార్టీ సిద్ధాంతాలతో ముద్రించిన నూతన సంవత్సరం క్యాలెండర్ ను ఆవిష్కరించారు. ఈ సందర్భంగా మండల అధ్యక్షుడు మేకల ఈశ్వర్ మాట్లాడుతూ జనసేన పార్టీ సిద్ధాంతాలను గాజు గ్లాస్ గుర్తును గడప గడపకు తీసుకెల్లి ఓడీసీ మండలంలో జనసేన పార్టీని బలోపేతం చేస్తామని తెలియచేసారు. ఈ కార్యక్రమంలో కొత్తచెరువు మండలం అధ్యక్షులు పూల శివ ప్రసాద్, సతీష్ కొండబోయన, ధనుంజయ, దేరంగుల ఉపేంద్ర, సద్దాం హుస్సేన్, శంకర్,గందోడి సతీష్,మహమ్మద్, బైరవశెట్టి, నాగేష్ జనసైనికులు పాల్గొన్నారు.

## ఆమదాలవలస నియోజకవర్గంలో జనసేన జెండా ఆవిష్కరణ

**ఆముదాలవలస (జనస్వరం) :** ఆమదాలవలస నియోజకవర్గం పొందూరు మండలంలో నందివాడ, నరసాపురంలో జనసేన జెండా ఆవిష్కరణ కార్యక్రమంలో జనసైనికులతో కలిసి ప్రధానకార్యదర్శి తమ్మిరెడ్డి శివశంకర్, జనసేన దళం వన్నెంరెడ్డి సతీష్ కుమార్, నియోజకవర్గ ఇంచార్జీ పేడాడ రామ్మోహన్ రావు పాల్గొన్నారు. అనంతరం ముఖ్య అతిథులు సుమారు 50 కుటుంబాలను కండువా కప్పి పార్టీలోకి ఆహ్వానించారు. ఈ కార్యక్రమంలో పొందూరు జెడ్పీటీసీ అభ్యర్థి అసిరినాయుడు, సరుబుజ్జి జెడ్పీటీసీ అభ్యర్థి మురళీమోహన్, పొందూరు మండల జనసేన నాయకులు రమణ, చిన్నంనాయుడు, అప్పలనాయుడు, సతీష్, లక్ష్మణ, హరి, బాబురావు మరియు జన సైనికులు భారీ సంఖ్యలో పాల్గొన్నారు.



## కోవూరు నియోజకవర్గంలో రహదారి కల్వర్టును స్వంత నిధులతో నిర్మించిన జనసైనికులు

**నెల్లూరు (జనస్వరం) :** కోవూరు నియోజకవర్గం పరిధిలోని విడవలూరు మండలం, తుమ్మగుంట అనే గ్రామం నుంచి వావిళ్ళ గ్రామానికి వెళ్లే ప్రధాన రహదారి లో గతంలో ఒక కల్వర్టు నిర్మించారు. ఈ కల్వర్టు దగ్గర రోడ్డు కొంత కాలానికే కుంగి పోయి ఎన్నో ప్రమాదాలు కూడా జరిగాయి. ఈ సమస్యని అధికారులు దృష్టికి ఎన్నిసార్లు తీసుకెళ్లినా ప్రయోజనం లేకుండా పోయింది. ఈ క్రమంలో జనసేనపార్టీ అధ్యక్షులు పవన్ కళ్యాణ్ గతంలో తలపెట్టిన #JSPFOR_AP_ROADS అనే నినాదంతో నెల్లూరు జిల్లా జనసేన పార్టీ అధ్యక్షులు చెన్నారెడ్డి మనుక్రాంత్ రెడ్డి నాయకత్వంలో విడవలూరు మండలం జనసేనపార్టీ అధ్యక్షులు కమతం శ్రీనాథ్ యాదవ్ ఆధ్వర్యంలో జనసేనపార్టీ నాయకులు, జనసైనికులు, గ్రామస్థులతో కలసి శ్రమాధానంతో రోడ్డుని బాగు చేశారు. శ్రీనాథ్ యాదవ్ మాట్లాడుతూ ప్రజల సమస్యలు పరిష్కరించడానికి ప్రభుత్వం పని చేయాలని.. రోడ్లు బాగలేక ప్రజలు నానా అవస్థలు పడుతుంటే అధికారులు నిమ్మకు నీరెత్తినట్టు చోద్యం చూస్తున్నారని.. ప్రజల క్షేమం, ప్రజా సమస్యల పరిష్కారం కోసం మాత్రమే జనసేనపార్టీ పనిచేస్తుందని తెలియచేశారు. ఈ కార్యక్రమంలో జనసేన నాయకులు చప్పిడి శ్రీనివాసులురెడ్డి, నాగేంద్ర, రాము, శ్రీను, శివ, శ్రీకాంత్, వర్మ, కోవూరు మండలం జనసేనపార్టీ అధ్యక్షులు అల్తాఫ్, సాయి, పవన్, ఏసురాజు తదితర జనసైనికులు పాల్గొన్నారు.



## సేవలతోనే గుర్తింపు

### జనసేన పార్టీ ప్రధాన కార్యదర్శి పాలవలస యశస్వి



**విజయనగరం (జనస్వరం) :** సమాజంలో చేసే సేవలతోనే గుర్తింపు వస్తుందని జనసేన పార్టీ రాష్ట్ర ప్రధాన కార్యదర్శి పాలవలస యశస్వి అన్నారు. స్థానిక 13వ డివిజన్ కు చెందిన యువనాయకుడు, జనసైనుకుడు సారిక విశ్వనాధ్జనసేన పార్టీ ప్రధాన కార్యదర్శి పాలవలస యశస్వి చేతుల మీదుగా అన్నదాన కార్యక్రమం ప్రారంభించారు. ఈ సందర్భంగా ఆమె మాట్లాడుతూ సమాజంలో చేసిన సేవలను బట్టే గుర్తింపు లభిస్తుందని, తద్వారా ప్రజల గుండెల్లో మంచిస్థానం లభిస్తుందన్నారు. ప్రతీఒక్కరూ ఇలాంటి సేవలు అందించాలని కోరారు. అన్నదానం చేసిన విశ్వనాధ్ ను ఆమె అభినందించారు. ఈ కార్యక్రమంలో భారీఎత్తున జనసేన నాయకులు, జనసైనుకులు, ఝాన్సీ వీరమహిళలు పాల్గొన్నారు.

## సిద్ధాంతాలతో కూడియున్న ఒకే ఒక పార్టీ "జనసేన పార్టీనే"

- పార్టీలో పలువురు చేరికలు
- సిద్ధాంతాలతో కూడియున్న క్యాలెండర్ విడుదల
- నాలుగు నియోజకవర్గ ముఖ్యనాయకులతో సమావేశం
- రాష్ట్ర ప్రధాన కార్యదర్శి పాలవలస యశస్వి



**విజయనగరం, (జనస్వరం) :** జనసేనపార్టీ సిద్ధాంతాలతో ఉన్న పార్టీ అని, పవన్ కళ్యాణ్ ఆశయం నుండి పుట్టిన పార్టీ జనసేన పార్టీ అని జనసేన పార్టీ రాష్ట్ర ప్రధాన కార్యదర్శి, విజయనగరం అసెంబ్లీ ఇంచార్జ్ పాలవలస యశస్వి అన్నారు. మంగళవారం ఉదయం జనసేన పార్టీ కార్యాలయంలో జనసేన పార్టీ సిద్ధాంతాలతో కూడియున్న 2022వ నూతన సంవత్సర పోకెట్ క్యాలెండర్లను ఆవిష్కరించారు. ఈ సందర్భంగా ఆమె మాట్లాడుతూ పవన్ కళ్యాణ్ ఆశయంతో, కొన్ని సిద్ధాంతాలతో రాజకీయాల్లో ఓ కొత్త ఒరవడిని సృష్టించేందుకు పార్టీని స్థాపించారని, పాతిక కేజీల బియ్యం కోసం కాదని, పాతిక సంవత్సరాల యువత భవిష్యత్తు కోసం జనసేన పార్టీ ఆవిర్భవించిందని, రాష్ట్రంలో ఏపార్టీకి సిద్ధాంతాలు లేవని, సిద్ధాంతాలతో కూడియున్న ఒకేఒక పార్టీ జనసేన అని అన్నారు. అనంతరం ఈ నెల 9,10వ తేదీల్లో ఉత్తరాంధ్రలో సంస్థాగతంగా పార్టీ బలోపేతం చేసేందుకు విశాఖపట్నంలో త్రిసభ్య కమిటీ సమావేశం ఉన్న నేపథ్యంలో విజయనగరం, నెలిమర్ల, ఎస్.కోట, చీపురుపల్లి నియోజకవర్గ నాయకులతో సమావేశాన్ని నిర్వహించారు. ఈ సమావేశాన్ని ఉద్దేశించి ఆమె మాట్లాడుతూ ప్రతీఒక్కరూ పార్టీ బలోపేతం చేసేందుకు కృషి చేయాలని, పవన్ కళ్యాణ్ ఆశయాలను, పార్టీ సిద్ధాంతాలను ప్రజల్లోకి తీసుకెళ్లటమే లక్ష్యంగా పని చేయాలని సూచించారు. పార్టీ సిద్ధాంతాలు నచ్చి ఎస్.కోట నియజకవర్గం, దెందూరు గ్రామస్తులు పదిమంది యశస్వి ఆధ్వర్యంలో పార్టీలో చేరారు. ఈ కార్యక్రమంలో ఎస్.కోట, నెల్లిమర్ల,చీపురుపల్లి, విజయనగరం నియోజకవర్గ ముఖ్య నాయకులతో పాటు వీరమహిళలు, జనసైనుకులు భారీగా హాజరయ్యారు.

### ఎదురుమోండి వాసుల

## బ్రిడ్జి కష్టాలు తీరెదెప్పుడు..?



**అవనిగడ్డ, (జనస్వరం) :** అవనిగడ్డ నియోజకవర్గం, నాగాయలంక మండలం ఎదురుమోండి వాసుల కష్టాలు తీరెదెప్పుడని గ్రామ ప్రజలు అసహన వ్యక్తం చేస్తున్నారు. ఎదురుమోండి బ్రిడ్జి నిర్మాణం మొదలు అయ్యేది ఎప్పుడు ? బందరు పోర్టు లాగానే కేవలం మాటలకే పరిమితమైన ఎదురుమోండి బ్రిడ్జి నిర్మాణం అని జనసేన నాయకులు వాపోయారు. జనసేన నాయకులు మాట్లాడుతూ 2019 వరదలు వచ్చినప్పుడు అక్కడ ఉన్న రోడ్డు కోతకి గురైంది. కానీ ఇప్పుటి వరకూ ఎలాంటి రక్షణ వ్యవస్థ ఏర్పాటు చెయ్యలేదని ఆవేదన వ్యక్తం చేశారు. అధికార పార్టీ నాయకులు మాటలు మాత్రం బాగా చెప్తున్నారు కానీ ఎలాంటి అభివృద్ధి పనులు చేయడం లేదు అని ఎదురుమోండి గ్రామ ప్రజలు అంటున్నారు. ఈ సమస్య మీద ప్రభుత్వాన్ని బలంగా ప్రశ్నించి, అధికారుల మీద ఒత్తిడి తెస్తామని నాగాయలంక మండల జనసేన అధ్యక్షులు చింతా వెంకటేశ్వరరావు అన్నారు. బైక్ ర్యాలీగా వెళ్ళి ఎదురుమోండి బ్రిడ్జి వంతెనను పరిశీలించారు. తక్షణమే బ్రిడ్జి నిర్మాణం చేపట్టాలని, లేనిచో జనసేన పార్టీ తరుపున పెద్ద ఎత్తున ఉద్యమం చేస్తామన్నారు.

## జనసేన నాయకుల అక్రమ అరెస్టు

**తిరుపతి (జనస్వరం) :** తిరుపత కొద్ది రోజులుగా ఉద్యోగాల నుంచి తొలగించిన ఎఫ్ఎన్ఓ, ఎంఎన్ఓ, కార్మికులు మా ఉద్యోగాలు మాకు తిరిగి ఇప్పించండి మా కుటుంబాలని ఆదుకోండి అని న్యాయపోరాటం చేస్తున్నారు. ఈ తరుణంలో జనసేన ఇంచార్జ్ కిరణ్ రాయల్ వారికి మద్దతు తెలిపి, నిరసనలో పాల్గొన్న జనసేన నాయకులు పట్టణ అధ్యక్షులు రాజారెడ్డి, మరియు రాజేష్ యాదవ్, బాబ్జి, హేమకుమార్, అమృత, కీర్తన, మునస్వామి, లను దౌర్జన్యంగా అరెస్టు చేసారు. కిరణ్ రాయల్ మాట్లాడుతూ అధికార పార్టీ యొక్క నిజస్వరూపం మరొక్కసారి నిరూపించుకోవడం జరిగిందని, ఇలాంటి అరెస్టు చేయడం చాలా బాధాకరం వెంటనే మా నాయకులను కార్మికులను రిలీజ్ చేయాలని కోరారు. న్యాయపరమైన పోరాటం చేస్తున్న వారిని ఉద్యోగాల్లోకి తిరిగి తీసుకోవాలి లేనట్లయితే ఈ ఉద్యమాన్ని మరింత ఉధృతం చేసే దానికి సిద్ధంగా ఉన్నామని తెలిపారు.



### మదనపల్లి సాధన సమితి ఆధ్వర్యంలో

## జనసేనపార్టీ పోరాటం

**మదనపల్లి (జనస్వరం) :** మదనపల్లి సాధన సమితి ఆధ్వర్యంలో సబ్ కలెక్టర్ కార్యాలయం వద్ద అఖిలపక్షం సభ్యులు మదనపల్లిని జిల్లా చేయాలని పోరాటం చేస్తున్నారు. ఈ కార్యక్రమానికి హాజరైన చిత్తూరు జిల్లా ప్రధాన కార్యదర్శి దారం అనిత మాట్లాడుతూ అన్ని మౌలిక సదుపాయాలు కలిగి ఉన్న మదనపల్లి నియోజకవర్గాన్ని జిల్లాగా ప్రకటించాలని కోరారు. అసలే రాష్ట్రం లోటు బడ్జెట్తో అప్పులపాలై అరకొర సంక్షేమ పథకాలు ప్రవేశపెట్టి దానిని పరిపాలన అంటూ తన భుజం తట్టుకుని సంబర పడుతోంది రాష్ట్ర ప్రభుత్వం. ఖజానా ఖాళీ అయిన ఈ సమయంలో కొత్త జిల్లాల ఏర్పాటు ఎలా చేస్తారని వాటిని ఎలా అభివృద్ధి చేస్తారని ప్రభుత్వాని ప్రశ్నించారు. కనీసం వృద్ధులకు జీతాలు, ప్రభుత్వ ఉద్యోగులకు జీతాలు చెల్లించే స్థితిలో ప్రభుత్వం లేదని.. ఎన్నికలు సమయంలో కేంద్ర ప్రభుత్వాని నిలదీసి రాష్ట్రానికి ప్రత్యేక హోదా తీసుకుని తెస్తామన్నారు. ప్రభుత్వం రాగానే పోలవరం ప్రాజెక్టు నిర్మాణం పూర్తి చేస్తామని చెప్పిన హామీలను వమ్ము చేస్తూ కొత్తగా జిల్లాల ఏర్పాటు విషయం తెరపైకి తేవడం హాస్యాస్పదమన్నారు.



## పెన్షన్ దారుల కుటుంబాలలో వెలుగుల సంతోషాన్ని నింపిన రాజోలు జనసేనపార్టీ వైస్ ఎంపీపీ



**రాజోలు, (జనస్వరం) :** గత, ప్రస్తుత ప్రభుత్వాల అధికారులు, ప్రజా ప్రతినిధుల ఆదరణకు నోచుకోని అర్హులైన పెన్షన్ దారులు గతంలో లబ్ది దారులు ప్రభుత్వ అధికారుల చుట్టూ కాళ్ళు అరిగేలా తిరిగిన కనికరించని ప్రజా ప్రతనిధులు. వారి బాధను, ఆవేదనను గుర్తించి నేను ఉన్నాను అని ధైర్యాన్నీ ఇచ్చి వారికి న్యాయం చేయాలని పట్టుదలతో శ్రమించి ప్రభుత్వ వైద్యులను సంప్రదించి జిల్లా స్థాయి అధికారుల ద్వారా లబ్ది దారులకు ప్రభుత్వం నుండి రావాల్సిన పింఛన్ల ను సకాలంలో వచ్చేలా పట్టు వదలని విక్రమార్కుడిలా కృషి చేసి జనసేన పార్టీ వైస్ ఎంపీపీ ఇంటుపల్లి ఆనంద రాజు వారందరికీ పెన్షన్ వచ్చేటట్లు చేయడం జరిగింది.

## ఉద్యోగులను, పెన్షనర్లను నిలువునా దగా చేసిన వైసీపీ ప్రభుత్వం

### అనంతపురం జిల్లా జనసేన పార్టీ కార్యదర్శి వాసగిరి మణికంఠ



**అనంతపురం, (జనస్వరం) :** అధికారంలోకి వచ్చిన వారం రోజుల్లో సీపీఎస్ విధానం రద్దు చేస్తాం, ఏ ప్రభుత్వం చేయని విధంగా జీతాలు పెంచుతామని హామీ ఇచ్చిన వైసీపీ ఇప్పుడు మాట తప్పింది, అధికారంలోకి వచ్చాక మరో మాట మాట్లాడటం మోసపూరిత చర్యగా జనసేన భావిస్తోంది. ప్రతి ఉద్యోగి పీఆర్సీ ద్వారా జీతం పెరుగుతుందని భావిస్తారు. ఈ రోజున వైసీపీ నాయకులు ఆదాయం మూడు రెట్లు పెరిగితే ఉద్యోగుల జీతాలు 30 శాతం తగ్గాయి. అధికారంలోకి వచ్చేందుకు సీపీఎస్ రద్దు చేస్తామని జీతాలు పెంచుతామన్నారు. ఇప్పుడు ప్రభుత్వ ఉద్యోగుల జీతభత్యాలకు సంబంధించిన డిమాండ్ల పరిష్కారానికి రాష్ట్ర ప్రభుత్వం చిత్తశుద్ధి కనపరచకుండా ఆధిపత్య ధోరణిలో వెళ్లింది. ఉద్యోగ ఉపాధ్యాయ కార్మిక పెన్షనర్ల పెద్ద ఎత్తున ఉద్యమాలు చేసిన అనంతరం పిఆర్సి సాధన సమితి స్టీరింగ్ కమిటీ సభ్యులతో ప్రభుత్వం చర్చలు జరిపిన తర్వాత ఇచ్చినటువంటి పీఆర్సీ ఉద్యోగ ఉపాధ్యాయ కార్మిక పెన్షనర్లను తీవ్ర నిరాశా నిస్పృహలకు గురి చేసింది. కనీసం ఆశుతోష్ మిశ్రా నివేదికను బయట పెట్టకపోవడం, ఫిట్మెంట్ ను 23 శాతం నుంచి ఏమాత్రం పెంచకపోవడం, పదవీ విరమణ వయస్సు 62 సంవత్సరాల నుండి తగ్గించకపోవడం నిరుద్యోగులకు ఉద్యోగఅవకాశాలు దెబ్బతీయడమే, సీపీఎస్ రద్దు పైన అదేవిధమైన ధోరణి అవలంభించడం శోచనీయం. ప్రభుత్వ వైఖరితో నష్టపోయిన ఉద్యోగ వర్గంపట్ల జనసేన పార్టీ సానుకూల దృక్పథాన్ని కనబరుస్తూ, వారి భావోద్వేగాలకు విలువ ఇస్తుంది. ప్రభుత్వం అహంకారం ధోరణితో ప్రవర్తిస్తూ ఇదేవిధంగా ఏ సమస్యకు శాశ్వత పరిష్కారం చూపకుండా ముందుకు వెళితే రాబోయే రోజుల్లో మూల్యం చెల్లించక తప్పదని పార్టీ తరపున హెచ్చరిస్తున్నామన్నారు.

# చెట్లను నరికే అధికారము ఎవరిచ్చారు

- అటవీ చట్టం ప్రకారం జరిమానా, నష్ట పరిహారం, క్రమశిక్షణ చర్యలు తీసుకోవాలి.
- పర్యావరణ పరిరక్షణ భాద్యత ప్రతి ఒక్కరిది.
- సంఘవిద్రోహాన్ని జనసేన సహించదు.
- జనసేనపార్టీ నియోజకవర్గ ఇంఛార్జ్ డాక్టర్ యుగంధర్ పొన్న



**కార్వేటినగరం, (జనస్వరం) :** చిత్తూరు జిల్లా కార్వేటినగరం మండలం, కొట్టార్వేడు గ్రామపంచాయతీ, కొట్టార్వేడు గ్రామంలో ఉన్న ప్రాథమిక పాఠశాలలో మూడు టేకు చెట్లు, రెండు కానుగ చెట్లు, ఎనిమిది తైలం చెట్లను వీఆర్వో బాబు రెడ్డి నరికి నేలమట్టం చేసి, వాటిని తన ఇంటికి తీసుకుపోవడాన్ని జనసేన పార్టీ నియోజకవర్గ ఇంచార్జ్ డాక్టర్ యుగంధర్ పొన్న తీవ్రంగా ఖండించారు. వాడెవడన్నా వీడెవడన్నా బాబు రెడ్డికి అడ్డేవడన్న అన్న చందంగా పంచాయతీ ఉందని ఆగ్రహం వ్యక్తం చేశారు. చెట్లను నరికే అధికారం ఎవరిచ్చారు? అటవీ చట్టం ప్రకారం బాబు రెడ్డికి జరిమానా, నష్ట పరిహారం, క్రమశిక్షణ చర్యలు తీసుకోవాలని ఈ సందర్భంగా మండల విద్యాధికారిని కలిసి వినతిపత్రం సమర్పించి డిమాండ్ చేశారు. పర్యావరణ పరిరక్షణ బాధ్యత బాబురెడ్డికి లేదా? పంచాయతీ సిబ్బందికి లేదా? నిరుపేదలు చదువుతున్న బడిలో పర్యావరణాన్ని ప్రోత్సహించి పిల్లల ఆరోగ్యానికి, వారి అభివృద్ధికి పాటు పడాల్సిన అధికారి అభివృద్ధి నిరోధకంగా మారడం హాస్యాస్పదం, అమానుషం, హేయమైన చర్య అని ఎద్దేవా చేశారు. బాబు రెడ్డి తన ఇంటి వద్ద ఉన్న దుంగలను పాఠశాలకు సమర్పించాలని ఆగ్రహం వ్యక్తం చేశారు. జనసేన పార్టీ సిద్ధాంతాల్లో పర్యావరణాన్ని పరిరక్షించే విధానం ముఖ్యమైనది అని తెలిపారు. పర్యావరణ పరిరక్షణ బాధ్యత ప్రతి ఒక్కరిదని ఈ సందర్భంగా తెలిపారు. సంఘవిద్రోహ చర్యలను జనసేన పార్టీ సహించదు, ఎక్కడ అభివృద్ధి నిరోధకం ఉంటుందో అక్కడ జనసేన ఉద్భవిస్తుంది, ఎక్కడ ప్రజలు కష్టాల్లో ఉంటారో, అక్కడ జనసేన ఉంటుంది, ఎక్కడ నిరుపేదలకు అన్యాయం జరుగుతుందో అక్కడికి జనసేన వస్తుందని హెచ్చరించారు. ఈ కార్యక్రమంలో మండల అధ్యక్షులు శోభన్ బాబు, ప్రధాన కార్యదర్శి నరేష్, జిల్లా సంయుక్త కార్యదర్శి రాఘవేంద్ర, ఉపాధ్యక్షులు విజయ్ తదితరులు పాల్గొన్నారు.

## రోడ్డు ప్రమాద బాధితులకు ఆర్థిక సాయం



**గుడివాడ, (జనస్వరం) :** కృష్ణాజిల్లా, గుడివాడ నియోజకవర్గం, గుడ్లవల్లేరు మండలం, కౌతవరం గ్రామంలో రోడ్డు ప్రమాదంలో వెన్నుముకకు దెబ్బ తగిలి రెండు కాళ్లు చచ్చుబడిపోయేనా రోజు వారి కూలీగా జీవనం సాగిస్తున్న పేద కుటుంబానికి చెందిన బంటు రామకృష్ణ, భవానికి జనసేన పార్టీ నాయకులు 11 వేల రూపాయలు, రెండు నెలలకు సరిపడా నిత్యావసర సరుకులు అందజేశారు. ఈ సందర్భంగా గుడివాడ నియోజకవర్గ, జనసేన పార్టీ నాయకులు సందు. పవన్ మాట్లాడుతూ చిన్న వయసులోనే రామకృష్ణకు ఇంత పెద్ద కష్టం రావటం చాలా బాధాకరమని, డాక్టర్ల సలహా మేరకు బాధితుడికి మెరుగైన వైద్యం అందించడంలో తన వంతు పూర్తి సహకారం అందిస్తానని, భవిష్యత్తులో ఆ కుటుంబానికి ఎల్లవేళలా స్థానిక జనసేన పార్టీ నాయకులు తోడుగా ఉంటారని భరోసా కల్పించారు. ఇలాంటి మహత్తర కార్యక్రమంలో తనను కూడా భాగస్వామ్యం కల్పించినందుకు స్థానిక నాయకులను అభినందించారు. ఈ కార్యక్రమానికి జనసేన పార్టీ నాయకులు తూము.వెంకటరత్నం, పేర్ని. జగన్ (జనసేన పార్టీ జిల్లా కార్యదర్శి) తోట చిన్నారి (గుడ్లవల్లేరు మండలం జనసేన పార్టీ అధ్యక్షులు) కుప్పినేని.శేషవేణి (వేణుతురు మిల్లి జనసేన పార్టీ గ్రామ సర్పంచ్) ఈ కార్యక్రమంలో జనసైనికులు ఆకుల మోహన్, షేక్ రబ్బానీ, గులివింద శ్రీను, అడపా.బాబి, కొండిశెట్టి.బాబి, ధూళిపూడి శ్రీకాంత్, సాయిన. నాగరాజు, బొల్లా.కింగ్, మరియు స్థానిక నాయకులు జనసేనపార్టీ కార్యకర్తలు పాల్గొన్నారు.

## నీటమునిగిన రాజోలు వీధులు

### పట్టించుకోని అధికారులు



**రాజోలు (జనస్వరం) :** పి.గన్నవరం ప్రధాన పంటకాలువ నుండి నీరు పొంగి పొర్లుతుండటంతో రాజోలులోని పలు వీధులు జలమయమయ్యాయి. పొద లాడ లాకుల వద్ద గేట్లు ఎత్తివేయడంతో కాలువలోకి భారీగా నీరు వచ్చి చేరిందని స్థానిక ప్రజలు వాపోయారు. రాజోలు మార్కెట్ సమీపంలో కాలువ కు కట్టిన రక్షణ గోడ తక్కువ ఎత్తులో ఉండటంతో నీరు రోడ్డు పై నుండి పొర్లి పోతుంది. దీంతో కోళ్ళ వారి వీధి, నాయి బ్రాహ్మణ వీధి, కొత్త వెంకటేశ్వర స్వామి వీధుల్లోకి నీరు చేరి రాకపోకలకు అంతరాయం ఏర్పడింది. అక్కడి ప్రజలు నడిచి వెళ్లే మార్గం లేక అనేక ఇబ్బందులు పడుతున్నారు. మురికి నీరు ఇళ్ళల్లో చేరి వాసన వస్తుందనీ పురుగులు, పాములు ఇళ్లల్లోకి చేరుతు న్నాయని అక్కడి ప్రజలు భయం వ్యక్తం చేస్తున్నారు. కాలువ ఎక్కువగా వచ్చిన ప్రతిసారీ ఇదే పరిస్థితి ఎదుర్కొంటున్నామని అయినా కూడా ప్రజాప్రతినిధులు, సంబంధిత అధికారులు కనీసం పట్టించుకోవడం లేదని ప్రజలు వాపోతు న్నారు. నీరు ఎక్కువగా ఉండిపోవడం వల్ల దోమలు అధికంగా చేరి చిన్న పిల్లలకు పెద్దలకు జ్వరాలు వస్తున్నాయని రాత్రులు నిద్ర కూడా పోలేని పరిస్థి తులు నెలకొని ఉన్నాయని చెబుతున్నారు. స్థానిక జనసేన నాయకులు మాట్లా డుతూ ఇరిగేషన్ డిపార్ట్మెంట్ వారు చొరవ తీసుకుని అక్కడ నీటిని వెంటనే తొలగించాలని. ఇకపై ఇటువంటి సమస్య పునరావృతం కాకుండా తగిన చర్య లు తీసుకోవాలని కోరారు.

## సమస్యలపై కలసి పోరాడదాం

### జనసేన కార్పొరేటర్ భీశెట్టి వసంతలక్ష్మీ



**విశాఖపట్నం, (జనస్వరం) :** మీతో మీ కార్పొరేటర్ (సమస్యలపై కలసి పోరాడదాం) అనే కార్యక్రమాన్ని ప్రారంభించిన విశాఖ 33 వార్డు జనసేన కార్పొరే టర్ భీశెట్టి వసంతలక్ష్మీ. ఇందులో భాగంగా మొదటి రోజు సౌత్ జైల్ రోడ్, 33వ వార్డు ప్రాంతంలో ప్రతి ఇంటింటికి వెళ్లి వారి యొక్క సమస్యలు తెలుసుకోవడం జరిగింది. ఆమె మాట్లాడుతూ 33 వార్డులో ప్రజల సమస్యలు ప్రత్యక్షంగా తెలుసుకోవడానికి సమస్యలపై కలసి పోరాడుదాం అనే కార్యక్రమం నిర్వహించామన్నారు. స్థానిక ప్రజలు సమస్యలు ఏవైనా ఉన్నా మాకు తెలియజేస్తే వాటికి సమస్య పరిష్కార దిశగా ప్రయత్నం చేస్తున్నామన్నారు. గతంలో ఎంతో మంది కార్పొరేటర్స్ 33 వార్డుకు పని చేసినా ప్రజల కష్టాలు పట్టించుకోలేదని ఆవేదన వ్యక్తం చేశారు. అందుకే జనసేన అధ్యక్షుడు పవన్ కళ్యాణ్ ఆదేశాల మేరకు ప్రజలతో మమేకం అవుతున్నామమన్నారు. ఈ కార్యక్రమం నేటికి ఐదో రోజుకు చేరింది. ఈ కార్యక్రమంలో దక్షిణ నియోజకవర్గం నాయకులు గోపికృష్ణ, వీర మహిళలు, జనసేన నాయకులు తదితరులు పాల్గొని కార్యక్రమాన్ని విజయవంతం చేశారు.

## చిన్నారి కుటుంబానికి ఆర్థిక సాయం



**కర్ణాటక, (జనస్వరం) :** అనారోగ్యంతో బాధపడుతున్న చిన్నారి కుటుంబానికి అఖిల కర్ణాటక పవర్ స్టార్ పవన్ కళ్యాణ్ అభిమానుల సేవాసమితి ఆధ్వర్యంలో చిన్నారి తల్లితండ్రులకు రూ.20,000 వేలు ఆర్థిక సాయం చేశారు. ఈ సందర్భంగా చిన్నారి తల్లితండ్రులు మాట్లాడుతూ మాకు సహాయం అందించిన జన సైనికులకు, పవన్ కళ్యాణ్‌కి కృతజ్ఞతలు తెలిపారు. ఈ కార్యక్రమంలో రాష్ట్ర అధ్యక్షులు మురళి గౌడ్, ఉపాధ్యక్షులు కిరణ్ కుమార్, సదస్సులు మురళి, నవీన్, దర్శన్, నరసింహ మూర్తి, అనిల్, జావిద్ తదితరులు పాల్గొన్నారు.

## జనసైనికుడి కుటుంబానికి ఆర్థిక సాయం



**అనంతపురం (జనస్వరం) :** పుట్టపర్తి నియోజకవర్గంలోని ఎనుములపల్లి గ్రామానికి చెందిన జనసైనికుడు దేవరకొండ హరీష్ అకాల మృతి చెందారు. వారి కుటుంబాన్ని పరామర్శించిన రాష్ట్ర ప్రధానకార్యదర్శి చిలకం మధు సూధన్ రెడ్డి, జిల్లా అధ్యక్షులు టి.సి వరుణ్ పాల్గొన్నారు. అకాల మృతి చెం దిన జనసైనికుడు దేవరకొండ హరీష్ కుటుంబానికి చేయూతగా టి.సి వరుణ్, చిలకం మధుసూధన్ రెడ్డి సమక్షంలో అనంతపురం జిల్లా ఉపాధ్యక్షులు అంకె ఈశ్వరయ్య రూ.లక్ష ఆర్థిక సహాయం చేశారు. అంకె ఈశ్వరయ్య మాట్లాడుతూ హరీష్ కుటుంబానికి జనసేన పార్టీ అండగా ఉంటుందని భరోసా ఇచ్చారు. ఈ కార్యక్రమంలో జిల్లా కమిటీ సభ్యులు, నాయకులు పాల్గొన్నారు.

## మదనపల్లి జిల్లా సాధనకు నిరసన

**మదనపల్లి, (జనస్వరం) :** చిత్తూరు జిల్లాలో మదనపల్లి జిల్లా సాధన జేఏసీ ఆధ్వర్యంలో ఎన్టీఆర్ సర్కిల్ నుండి అనిబిసెంట్ సర్కిల్ వరకు మదనపల్లి జిల్లా సాధన జేఏసీ ఆధ్వర్యంలో జనసేన పార్టీ వివిధ రాజకీయ పార్టీలు, ప్రజా సంఘాలు మదనపల్లి నియోజకవర్గం ప్రజలతో కలిసి మదనపల్లిని జిల్లా చేయాలని నిరసన నినాదాలు చేశారు. ఈ కార్యక్రమంలో జనసేన పార్టీ ప్రధాన కార్యదర్శి దారం అనిత, మదనపల్లి జనసేన నాయకులు రాందాస్ చౌదరి, శ్రీనివాస్, వెంకటేష్, పవన్ తదితరులు పాల్గొన్నారు.



## జనసేనపార్టీ జెండా ఆవిష్కరణ



**రాజోలు, (జనస్వరం) :** తూర్పుగోదావరి జిల్లా రాజోలు నియోజకవర్గం గెద్దాడ గ్రామములో రాజోలు నియోజకవర్గ మామిడికుదురు మండలం జనసేన అధ్యక్షులు జాలెం శ్రీనివాస రాజా ఆధ్వర్యంలో జనసేన పార్టీ గ్రామ కమిటీ సమావేశం, జనసేన జెండా ఆవిష్కరణ చేశారు. ఈ సందర్భంగా గెద్దాడ గ్రామంలో జనసేన ఓటింగ్ శాతం గురించి జనసేన పార్టీ ఓటింగ్ శాతాన్ని గ్రామంలో ఏ విధంగా పెంచుకోవాలి అనేదానిపై రాజోలు నియోజకవర్గ జనసేన నాయకులు గెడ్డం మహాలక్ష్మి ప్రసాద్ చక్కగా వివరించారు. 2024లో జనసేన పార్టీ అధికారంలోకి రావాలంటే ప్రతీ గ్రామంలో కూడా ఇటువంటి విశ్లేషణ చాలా అవసరం. మీటింగ్ అనంతరం పలువురికి జనసేన జెండా కప్పి పార్టీలోకి సాదరంగా ఆహ్వానించారు. ఈ కార్యక్రమంలో జనసేన నాయకులు, కార్యకర్తలు పాల్గొన్నారు.

## గుంతకల్లును జిల్లా కేంద్రంగా చేయాలి

### జనసేన నాయకులు నిరసన దీక్ష



**గుంతకల్లు, (జనస్వరం) :** అనంతపురం జిల్లా గుంతకల్లు నియోజకవర్గాన్ని జిల్లా కేంద్రంగా ప్రకటించాలని కోరుతూ ( బి.ఆర్ అంబేద్కర్ విగ్రహం వద్ద గుంతకల్లు జిల్లా సాధన సమితి వారు చేపట్టిన "నిరసన దీక్ష" కార్యక్రమంలో జనసేన పార్టీ అనంతపురం జిల్లా సంయుక్త కార్యదర్శి అరికేరి జీవన్ కుమార్, తాడిపత్రి విజయకుమార్, గుంతకల్ జనసైనికులు ఆర్ సి సురేష్, సోహెల్, దశరథ్, మహేష్, మనీ, ఫిరోజ్, రవి పాల్గొని మద్దతు తెలిపారు. ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ అన్ని అర్హతలు కలిగిన గుంతకల్లును జిల్లా చేయకపోవడం చాలా బాధాకరం. రోడ్లు వేయండి, అనీ అడిగితే జిల్లాకు ఒక ఎయిర్ పోర్టు కడతాము గాల్లో ఎగరండి అని.. ఉద్యోగులకు న్యాయం చేయండి అని అడిగితే ఉద్యోగులకు ఎస్మా ప్రయోగిస్తామని భయపెట్టడం కరెంట్ కట్ చేస్తూ చిల్లర రాజకీయం చేస్తున్నారు. ఇప్పటికైన ప్రభుత్వం ప్రజా సమస్యలు తీరుస్తూ తూతూమంత్రంగా రెవెన్యూ డివిజన్ అనీ ప్రకటించడం కాకుండా గుంతకల్లును జిల్లాగా ప్రకటించాలి అనీ డిమాండ్ చేశారు.

## నూజివీడును కృష్ణా జిల్లాలోనే ఉంచాలి

### కృష్ణా జిల్లా జనసేనపార్టీ ఉపాధ్యక్షులు మత్తె వెంకటేశ్వర రావు



**నూజివీడు, (జనస్వరం) :** కృష్ణా జిల్లాలో ఉన్న నూజివీడు నియోజకవర్గాన్ని ఏలూరు జిల్లాలో కలపడాన్ని వ్యతిరేకిస్తూ, నూజివీడుని విజయవాడ జిల్లాలోనే ఉంచాలని కోరుతూ జిల్లాల విభజనలో నూజివీడు పరిసర ప్రాంత ప్రజలకు జరిగిన అన్యాయంపై నూజివీడు జేఏసీ ఆధ్వర్యంలో జరుగుతున్న నిరసన కార్యక్రమంలో కృష్ణాజిల్లా జనసేన పార్టీ ఉపాధ్యక్షులు మత్తె వెంకటేశ్వర రావు, జనసేన మత్స్యకార సమితి రాష్ట్ర ప్రధాన కార్యదర్శి యుగేందర్ తో కలిసి పాల్గొని సంఘీభావం తెలపారు. ఈ కార్యక్రమంలో నియోజకవర్గ జనసేన పార్టీ మండల అధ్యక్షులు, జనసైనికులు నాయకులు పాల్గొన్నారు.

## మత్స్యకార నాయకులతో పిఠాపురం నియోజకవర్గ ఇంఛార్జ్

**కాకినాడ, (జనస్వరం) :** కాకినాడలో ఈ నెల 20వ తేదీన ప్రారంభమయ్యే మత్స్యకార అభ్యున్నతి సభలో జనసేన అధ్యక్షులు పవన్ కళ్యాణ్ పాల్గొంటున్నారు. కావున మత్స్యకారులను మోటివేట్ కోసం, యు కొత్తపల్లి మండలం వెళ్లి అక్కడ మత్స్యకార నాయకులతో సమావేశమయ్యే వారికి తగిన సూచనలు అందిస్తూ వారి సమస్యలు తెలుసుకున్నారు. అలాగే భారీగా ఈ సభకు మత్స్యకారులు, జనసైనికులు, నాయకులు, వీర మహిళలు పాల్గొని ఈ సభను విజయవంతం చేయాలని పిఠాపురం జనసేన పార్టీ ఇంఛార్జ్ మాకినీడి శేషు కుమారి తెలియజేశారు.



# సేనానిపై నోటికి జారితే ఖబడ్దార్ : కిరణ్ రాయల్



**తిరుపతి (జనస్వరం) :** రాష్ట్ర సీఎం హెూదాలో ఉండి వైఎస్ జగన్ దిగజారి ఓట్లు వేసి గెలిపించిన అమాయక ప్రజలతో జిత్తులమారి జిమ్మిక్కుల రాజకీయం చేయడం అవమానకరమని జనసేన పార్టీ తిరుపతి అసెంబ్లీ ఇంచార్జ్ కిరణ్ రాయల్ ప్రెస్ క్లబ్ లో మాట్లాడారు. వైసీపీ నాయకులు, జనసేన పై చేసిన విమర్శలకు కౌంటర్‌గా ప్రతి విమర్శల్ని సంధించారు. ఆయన మాట్లాడుతూ ఉద్యోగుల పీఆర్సీ విషయాన్ని ఆయనే లేవనెత్తుతాడు. ఆయనే పరిష్కరిస్తున్నటు ప్రకటించి ఆయనే మన్ననలు పొందేలా వ్యూహం రచించాడు. ప్రపంచంలోనే లేటెస్ట్ పాలిటిక్స్ అని ఉరకలు విసిరారు. కరోనా కష్టాల్లో ఉన్న సిని పరిశ్రమ కోసం పెద్దగా సీఎం జగన్ తో మాట్లాడడానికి తమ మెగాస్టార్ చిరంజీవి వచ్చారే గాని మంచు విష్ణు అన్నట్లు.. మా చిరంజీవి స్వప్రయోజనాల కోసం పోలేదని స్పష్టం చేశారు. తిరుపతి ఎంపీ రాయలసీమ ఎంపీగా వ్యవహరిస్తున్నారని ఓట్లు వేసి గెలిపించిన తిరుపతి పార్లమెంటు పరిధిలోని ప్రజలకు సంబంధించిన సమస్యలను పరిష్కరించాలని నడికుడి రైల్వే ప్రాజెక్టుని గాలికి వదిలేశారని ప్రజలకు ఉపయోగపడే పనులు చేయాలని డిమాండ్ చేశారు. వైసీపీ నేత సజ్జల.. చంద్రబాబు దత్తపుత్రుడిగా మా జనసేనాని విమర్శించడంపై ఆగ్రహం వ్యక్తం చేశారు. తమ పార్టీ వ్యవస్థాపకులు రాష్ట్ర ప్రజల దత్తపుత్రుడని కొనియాడారు. వైసీపీ జెండా పట్టుకుంటే మెంటల్ స్టార్‌ని కూడా మెగాస్టార్ తో సమానంగా పక్కన కూర్చోపెట్టుకుంటారని దుయ్యబట్టారు. ఒక్క ఛాన్స్ తో జగన్ సీఎంగా పీఠం ఎక్కి ప్రజలను దోచుకుం టున్నారని, జనం భయం ఆందోళన చెంది తమ నాయకులు పవన్ కు నీరాజనాలు పడుతున్నారని భవిష్యత్తు సీఎం తమ జనసేనానేనని ఆశాభావం వ్యక్తం చేశారు. రాష్ట్రంలో జిల్లాలను విడదీసి జిల్లాల వారీగా చిచ్చు పెడుతూ సీఎం జగన్నాటకం ఆడుతున్నాడన్నారు. ఈ కార్యక్రమంలో జనసేన నేతలు తిరుపతి సిటీ అధ్యక్షులు రాజారెడ్డి, రాజేష్ యాదవ్, బాబ్జి, హేమ కుమార్, సుమన్ బాబు, మునస్వామి, కీర్తన, అమృత, అరుణ తదితరులు పాల్గొన్నారు.

## నిత్యావసర సరుకులు పంపిణీ

కదిరి, (జనస్వరం) : అనంతపురం జిల్లా కదిరి మండలం కొండమనాయుడు పాలెంలో నివశిస్తున్నటువంటి కూలిపని చేసుకుంటూ జీవనం గడిపే ముడే సుధాకర్ నాయక్ అనే వ్యక్తికి రెండు కిడ్నీలు ఫెయిల్ అవ్వడం వల్ల కుటుంబ పోషణ భారంగా మారింది. ఇతను వైద్యం నిమిత్తం కదిరి నుంచి తిరుపతికి నెలకు రెండు లేదా మూడు సార్లు డయాలసిస్ చేపించుకోవడానికి వెళ్లాల్సిన పరిస్థితి. ఈ డయాలసిస్ కు వెళ్ళే ప్రతి సారీ 20,000 వేలు నుంచి 30,000 వేల రూపాయల దాకా ఖర్చు రావడంతో మన జనసేన పార్టీ కార్యకర్తలకు కొండమ నాయుని పాల్యంలో ఉన్న తన స్నేహితులు సమాచారం అందించడం జరిగింది. వీరి ఆర్థిక పరిస్థితిని గమనించి వారికి కదిరి జనసైనికులు సహకారంతో నిత్యావసర సరుకులు అందించారు. ఆపరేషన్ కోసం రెండు కిడ్నీలు మార్చాలని వైద్యులు సూచించారు. ఇది అత్యధిక ఖర్చుతో కూడుకున్న కారణంగా వారి కుటుంబ సభ్యులు దాతల ఆర్థిక సాయం కోసం ఎదురుచూస్తున్నారు. ఈ కార్యక్రమంలో లక్ష్మణ కుటాల, అనిల్, శ్రీధర్, రాజేంద్ర, మున్న, సోము శేఖర్, గణేష్ రాజ్, గౌతమ్, జనసైనికులు, కొండమనాయుని పాల్యం గ్రామస్థులు పాల్గొన్నారు.



## జనసేన కార్యకర్తలపై దాడి సరికాదు

### జిల్లా ఉపాధ్యక్షులు జయరాం రెడ్డి



**పెనుకొండ, (జనస్వ రం) :** నియోజక వర్గంలో గోరంట్ల మండలం కొండా పురం జనసేన ఎంపీటీసీ అభ్యర్థిగా పోటీ చేసిన కదిరమ్మ, ఈశ్వర్ ఇళ్లపై వైసీపీకి చెందిన రౌడీ మూకలు అర్ధరాత్రి 12 గంటల సమయంలో రాళ్ల దాడులు చేశారు. ఈ విషయం తెలుసుకున్న జిల్లా ఉపాధ్యక్షులు జయరాం రెడ్డి వారి దగ్గరకు వెళ్లి పరామర్శించారు. ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ జనసేన నాయకులు పైన గాని కార్యకర్తల పైన గాని అహంకార ధోరణితో దాడులు చేస్తే చూస్తూ ఊరుకోం అవసరమైతే తీవ్రంగా ప్రతిఘటిస్తామన్నారు. మీ ఒంటి మీద దెబ్బ పడితే మా ఒంటి మీద దెబ్బ పడినట్లే అని భరోసా కల్పించి పోలీస్ స్టేషన్ కు వెళ్లి ఈ సంఘటనపై దర్యాప్తు జరిపి వైసీపీ రౌడీమూకలపై తక్షణమే చర్యలు తీసుకోవాలని, బాధితులకు న్యాయం చేయాలని, పెనుగొండ నియోజకవర్గం గోరంట్ల మండలం జనసైనికులు మనో ధైర్యాన్ని నింపి భరోసా కల్పించారు. ఈ కార్యక్రమంలో అనంతపురం జిల్లా జనసేన ఉపాధ్యక్షులు లాయర్ కుంటిమద్ది జయరాం రెడ్డి, అనంతపురం జిల్లా లీగల్ సెల్ అధ్యక్షుడు మురళీకృష్ణ, అనంతపురం జిల్లా ప్రధాన కార్యదర్శి అబ్దుల్, కార్యదర్శి సురేష్, డాక్టర్ తిరుపతియేంద్ర, వెంకటేష్, రంగరాజు, అనిల్ పుట్టపర్తి నియోజకవర్గం, గోరంట్ల మండలం జనసేన నాయకులు కార్యకర్తలు పాల్గొన్నారు.

# ఉద్యోగులను మోసం చేసిన వైసీపీ ప్రభుత్వం

### కదిరి జనసేనపార్టీ ఇంఛార్జ్ భైరవ ప్రసాద్



**కదిరి, (జనస్వరం) :** సీఎం జగన్ రెడ్డి ఆయన పాదయాత్ర సందర్భంగా ప్రభుత్వ ఉద్యోగులకు అలవికాని హామీలు ఇచ్చి, అందులో భాగంగా ఉద్యోగస్తులకు సీపీఎస్ రద్దు చేస్తామని, వారికి జీతాలు పెంచుతామని అలాగే పోలీసులకు వారాంతపు సెలవులు ఇస్తామని, నిరుద్యోగులకు జనవరి ఒకటో తారీఖున జాబ్ క్యాలెండర్ ప్రకటిస్తామని రకరకాల అబద్ధపు హామీలు గుప్పించి, గద్దెనెక్కిన తర్వాత అవి అమలు చేయలేక వారికి జీతాలు కూడా ఒకటో తారీఖున ఇవ్వలేక పిఆర్సిని కూడా ఐఆర్ కన్నా తక్కువ ఇస్తూ పింఛన్ దారులను కూడా మోసం చేశారన్నారు. దీన్ని దృష్టిలో పెట్టుకుని ఉద్యోగస్థులు రోడ్డు ఎక్కడం జరిగింది. దీనికి మా అధ్యక్షులు పవన్ కళ్యాణ్ కూడా మద్దతు ప్రకటించారు. ఒక రాజకీయ పార్టీగా ఉద్యోగుల తరఫున, నిరుద్యోగులు తరఫున వారికి మద్దతు తెలపడం మా వంతు బాధ్యత. కానీ వైసిపి నాయకులు, ప్రభుత్వ సల హాదారులు మా అధ్యక్షుని విమర్శించడం ఎంతవరకు సమంజసం, మీరు ఇచ్చి న హామీలను ఉద్యోగస్తులు అమలు చేయమంటే వారికి ఆ హామీల అమలు చేయకపోగా వారిపై మీ వలంటీర్ల ద్వారా వారికి వ్యతిరేకంగా పాంప్లెట్లు పంచడం ఎంతవరకు సమంజసమని కదిరి జనసేన పార్టీ ఇంఛార్జ్ భైరవ ప్రసాద్ తెలియజేశారు. అలాగే మన రాష్ట్రానికి రావాల్సిన రైల్వే ప్రాజెక్టుల విషయంలో మన ఎంపీలు నోరు విప్పకపోవడం దారుణాతి దారుణం. కేంద్ర ప్రభుత్వం ప్రకటించిన రైల్వే ప్రాజెక్టులకు రాష్ట్ర వాటాను ఇవ్వకపోవడం జనసేన పార్టీ తీవ్రంగా ఖండిస్తుంది. కడప, బెంగళూరు రైల్వే మార్గం ఎప్పటికి కంప్లీట్ అవుతుందో తెలియకుండా ఉంది. అలాగే కదిరి పుట్టపర్తి రైల్వే లైన్ అని చెప్పి సర్వే కూడా చేసినదానికి ఇంతవరకు హిందూపురం ఎంపీ గోరంట్ల మాధవ్ దానిని ముందుకు తీసుకోలేకపోవడం ఆయన చేత కాని తనానికి నిదర్శన మన్నారు. ఈ ప్రభుత్వానికి తన హామీలను నెరవేర్చాలని అనుకుంటే ఉద్యోగస్తు లకు ఇవ్వాల్సిన జీతభత్యాలను ఇచ్చి అలాగే మన రాష్ట్రానికి రావాల్సిన రైల్వే ప్రాజెక్టులకు రాష్ట్ర వాటా డబ్బులు జమ చేసి రైల్వే ప్రాజెక్టులు సత్వరం పూర్తి చేసి రాష్ట్ర అభివృద్ధికి దోహదపడాలని జనసేన పార్టీ తరఫున కోరారు.

# సొమ్మొకరిది.. సోకు ఇంకొకరిది అన్న చందంగా వైసీపీ పాలన

### పాలవలస యశస్వి

**విజయనగరం (జనస్వరం) :** రాష్ట్ర ప్రభుత్వ పాలన, సంబంధిత మంత్రుల పనితీరు చూస్తుంటే వైసీపీ ప్రభుత్వానికి, సీఎం జగన్‌కి ప్రజలు బుద్ధి చెప్పే రోజులు ఎంతోదూరం లేదని జనసేన పార్టీ రాష్ట్ర ప్రధాన కార్యదర్శి, విజయనగరం అసెంబ్లీ ఇంచార్జ్ పాలవలస యశస్వి అన్నారు. జనసేన పార్టీ కార్యాలయంలో ఆమె విలేకరుల సమావేశాన్ని నిర్వహించారు. ముందుగా గాణగంధర్వుడు గంటసాల వారి వర్ధంతి సందర్భంగా ఆయన చిత్రపటానికి పూలమాల వేసి నివాళులర్పించారు. ఈ సందర్భంగా ఆమె మాట్లాడుతూ రాష్ట్రంలో పాలన అస్తవ్యస్తంగా ఉందని, రాష్ట్రాన్ని సంక్షేమం దిశగా కాకుండా దివాళా తీసిన రాష్ట్రంగా తీర్చిద్దేందుకు వైసీపీ ప్రభుత్వం కంకణం కట్టుకుందని ప్రభుత్వ పాలన తీరుపై యశస్వి మండిపడ్డారు. ఈ మధ్య కాలంలో ప్రభుత్వ ఉద్యోగులకు ఎన్నికల్లో ఇచ్చిన హామీలను పిఆర్సీపై తుంగలో తొక్కి ఉద్యోగస్తులకు మొండిచేయి చూపారు. ప్రభుత్వ ఉద్యోగుల సం



ఘాల నాయకులను మభ్యపెట్టి, మశిబూసీ మారేడు కాయ అన్న చందంగాచేసి కొందరి ఉద్యోగస్తులను, ఉపాధ్యాయులను ఇబ్బందులు పెడుతూ, రాష్ట్ర మంత్రుల జోక్యం చేసుకొని ఇస్తామన్న హామీను పక్కన పెట్టి అభద్రతా భావం కలిగేలా చేశారు. రాష్ట్ర ప్రభుత్వానికి చిత్తశుద్ధి లేకనే రైల్వే ప్రాజెక్టులు పూర్తికావడం లేదని, అందుకే కోటిపల్లి-నరసాపురం రైల్వే లైన్ సగంలో ఆగిపోయిందని, కేంద్ర ప్రభుత్వంతో కలిసి చేసిన అన్నిప్రాజెక్టులు రాష్ట్ర ప్రభుత్వం ఇవ్వాల్సిన వాటా ఇరువైఐదు శాతం పెట్టకపోవడంతో రాష్ట్ర ప్రభుత్వం రైల్వే ప్రాజెక్టులు నీరుగార్చేలా చేస్తుందని ఆరోపించారు. రాష్ట్ర పాలన ఇలాంటి క్లిష్టమైన పరిస్థితుల్లో ఉంటే ఓవైపు మంత్రి సిదిరి అప్పలరాజు పోలీసుఅధికారిపై, ఓ రౌడీలా, గూండాలా పలుకలేని పదజాలంతో అవమానించడాన్ని తీవ్రంగా ఖండిస్తున్నామని, ఖచ్చితంగా పోలీసులకు క్షమాపణ చెప్పాలని, లేదంటే మంత్రిపై వ్యక్తిగతంగా కేసుపెడతామని హెచ్చరించారు. రాష్ట్ర ప్రభుత్వం చేస్తున్న ఆగడాలకు ఖచ్చితంగా జనసేన చెక్ పెడుతుందని, ప్రజలు పడుతున్న ఇబ్బందులను ప్రభుత్వానికి తెలిసేలా ఎండగడుతూ ప్రతీ నియోజకవర్గం, అన్ని జిల్లాల్లో జనసేన జనాల్లోకి తీసుకెళ్లటమే కాకుండా ఇలా ప్రింట్, ఎలక్ట్రానిక్ మీడియా ద్వారా ప్రజల్లో చైతన్యం తెస్తామన్నారు. ఈ సమావేశంలో అమెతోపాటు జనసేన ఝాన్సీ వీరమహిళ మాతా గాయత్రీ, జనసేన పార్టీ సీనియర్ నాయకులు త్యాడ రామకృష్ణారావు(బాలు), లాలిశెట్టి రవితేజ, యర్నాగుల చక్రవర్తి, కార్పొరేట్ అభ్యర్థులు లోపింటి కళ్యాణ్, దాసరి యోగేష్, మిడతాన రవికుమార్, తాతపూడి రామకృష్ణ పాల్గొన్నారు.

# దివ్యాంగులకు ట్రై సైకిల్లు ఇవ్వాలి

### జనసేన నాయకులు గోగన ఆదిశేషు



**బాపట్ల, (జనస్వరం) :** జనసేన పార్టీ దివ్యాంగుల జనసైనికుడు గోగన ఆదిశేషు మాట్లాడుతూ 2019 డిసెంబర్లో బాపట్ల మున్సిపల్ హైస్కూల్లో దివ్యాంగుల ఉపకరణాల క్యాంపులను ఏర్పాటు చేసినట్లు తెలిపారు. ఈ క్యాంపు ఆల్ ఇన్కో ఫౌండేషన్ ఎంపీ నిధులతో ఉపకరణాలు తీసుకువచ్చి రెండు సంవత్సరాలు అవుతున్న ఇంతవరకు కూడా ఆ ఉపకరణాలు పంపిణీ చేయలేదు. శిధిలావస్థలో ఉన్న ఉపకరణాలని ఎంపీ నందిగామ సురేష్ వెంటనే పంపిణీ చేయాలని జనసేన పార్టీ దివ్యాంగుల జనసైనికుడు గోగన ఆదిశేషు డిమాండ్ చేశారు. ఈ కార్యక్రమంలో కంది వెంకటరెడ్డి, గంటా నాగమల్లేశ్వరరావు, షేక్ సుభాని, దేవి రెడ్డి శ్రీనివాసరావు తదితరులు పాల్గొన్నారు.

# వీఆర్ఏలు చేస్తున్న పోరాటానికి జనసేన మద్దతు



**తణుకు (జనస్వరం) :** ఆంధ్రప్రదేశ్ గ్రామ రెవిన్యూ సహాయకుల సంఘం రాష్ట్ర కమిటీ సూచనల మేరకు తణుకు మండలం వీఆర్వో లు మారుకొండ బలరాం, కట్టుంగ పోసియ్య వీఆర్వో ల నేతృత్వంలో నిరాహార దీక్ష జరుగుతోంది. జనసేన పార్టీ తణుకు నియోజకవర్గం నాయకుడు అనుకుల రమేష్ సందర్శించి వారికి జనసేన పార్టీ పూర్తి మద్దతునిస్తుందని తెలియజేశారు. ఈ సందర్భంగా అనుకుల రమేష్ మాట్లాడుతూ ఈ రోజు వీఆర్వో ల న్యాయమైన డిమాండ్ రీత్యా పెరిగిన ధరలు దృష్టి లో పెట్టుకుని కనీస వేతనం 21000 రూపాయలు అందజేయాలని, అలాగే ఇచ్చిన డీఏ రికవరీ ఉత్తర్వులు ఉపసంహరించుకోవాలని, డిఏతో కూడిన వేతనాలు అందించాలని కోరారు. నామినీలుగా పనిచేస్తున్న వారందరినీ విఆర్ఏలుగా నియమించాలని, అర్హులందరికీ ప్రమోషన్లు ఇవ్వాలని కోరారు. అదేవిధంగా విఆర్వోల న్యాయమైన కోరికలు ప్రభుత్వం దృష్టికి తీసుకువెళ్ళకుండా వారి యొక్క దీక్షలను భగ్నం చేసే దిశగా తహశీల్దార్ వారిని విధులకు రావాలని భయపెట్టడం సరికాదని రమేష్ అన్నారు. ప్రభుత్వ పథకాల అమలుకోసం అనుక్షణం కష్టపడే వీఆర్వోలకు తణుకు నియోజకవర్గం జనసేన పార్టీ తమ సంపూర్ణ మద్దతు ఇస్తుందని తెలియజేశారు. ఈ కార్యక్రమంలో జనసేన నాయకులు కానూరి మాధవరాయుడు, సుందర వెంకట్రావు, రుద్ర సతీష్ తదితరులు పాల్గొన్నారు.

### పాకాల మండలంలో

# జనసైనికుల ఆత్మీయ సమావేశం



**చిత్తూరు (జనస్వరం) :** చిత్తూరు జిల్లా అధ్యక్షులు హరిప్రసాద్ ఆదేశాల మేరకు పాకాల మండలంలో మండల అధ్యక్షుడు గురునాథ్ తలారి అధ్యక్షతన జనసైనికుల ఆత్మీయ సమావేశం నిర్వహించారు. పాకాల మండల కమీటీ సభ్యులను ఎన్నుకున్నారు. జనసేన నాయకులు మాట్లాడుతూ రాజకీయం డబ్బుతో ముడిపడిన వ్యవస్థ అని రాజకీయలవైపు కన్నెత్తి చూడలంటేనే భయపడేవారిని సైతం ఎంతో మంది యువకులకు ఆవకాశం కల్పించిన పార్టీ జనసేన అని అన్నారు. గ్రామాలు అభివృద్ధి చెందాలంటే యువతలో ప్రశ్నించే తత్వం రావాలని అప్పుడే అవినీతి జరగకుండా పారదర్శకంగా అభివృద్ధి పనులు సక్రమంగా జరుగుతాయని తెలిపారు. ప్రతి జనసైనికుడు పవన్ కళ్యాణ్ ఆశయాలను, జనసేన పార్టీ సిద్ధాంతాలను ప్రతి గడపకు తీసుకెళ్లాలని సూచించారు. ఈ కార్యక్రమంలో రాష్ట్ర కార్యదర్శి సుభాషిణి, జిల్లా కార్యదర్శులు ఎం.నాసీర్, మనోహర్, జనసేన నాయకులు, జనసైనికులు పాల్గొన్నారు.

# నూతన సంవత్సర క్యాలండర్ ఆవిష్కరణ



**పుట్టపర్తి, (జనస్వరం) :** అనంతపురం జిల్లాలోని పుట్టపర్తి నియోజకవర్గంలో గోరంట్ల జనసేన నాయకులు ముద్రించిన నూతన క్యాలెండర్‌లను జనసేన జిల్లా అధ్యక్షులు టి.సి.వరుణ్, రాష్ట్ర ప్రధాన కార్యదర్శి చిలకం మధుసూదన్ రెడ్డి చేతుల మీదుగా గోరంట్ల నాయకులు వెంకటేష్ తదితరులు క్యాలెండర్లను ఆవిష్కరించారు. ఈ సందర్భంగా నాయకులు మాట్లాడుతూ జనసేన పార్టీ సిద్ధాంతాలను గాజు గ్లాస్ గుర్తును ప్రజల్లోకి బలంగా తీసుకుని వెళ్లాలని ప్రతి గ్రామంలో కూడా జనసేన పార్టీని బలోపేతం చేయాలని సూచించారు. ఈ కార్యక్రమంలో జిల్లా ఉపాధ్యక్షులు అంకె ఈశ్వరయ్య, జిల్లా ప్రధాన కార్యదర్శిలు అబ్దుల్, పత్తి చంద్రశేఖర్, దాసరి రామాంజనేయులు, సంయుక్త కార్యదర్శి విజయ్ కుమార్, అనురాధ, గోరంట్ల శ్రీ హరి తదితరులు పాల్గొన్నారు.

# నిరసన దీక్షకు జనసేన మద్దతు



**గుంతకల్, (జనస్వరం) :** అనంతపురం జిల్లాలో గుంతకల్ జిల్లా సాధన సమితి ఆధ్వర్యంలో గుంతకల్ పట్టణం డాక్టర్ "బాబాసాహెబ్ అంబేద్కర్" విగ్రహం సర్కిల్ వద్ద చేస్తున్న నిరసన దీక్షకు అనంతపురం జిల్లా జనసేన పార్టీ కార్యదర్శి వాసగిరి మణికంఠ, మండల అధ్యక్షుడు కురుబ పురుషోత్తం సంఘీభావం తెలిపారు. ఈ సందర్భంగా వాసగిరి మణికంఠ మాట్లాడుతూ గుంతకల్ పట్టణం అనేక ఉపాధి అవకాశాలు కలిగినటువంటి స్పిన్నింగ్ మిల్లు, స్లిప్పర్ ఫ్యాక్టరీ, లెదర్ ఫ్యాక్టరీ, టైర్ ఫ్యాక్టరీ, రైల్వే జోన్ విషయంలో మోసపోయిందని ఇప్పుడు మరీ కొత్త జిల్లాల విషయంలోనూ అదే జరుగుతుందని గుంతకల్లు జిల్లా ఏర్పాటుకు అవసరమైన ప్రభుత్వ స్థలాలు, దేశంలో ఎక్కడికైనా చేరుకోడానికి అతిపెద్ద రైల్వే జంక్షన్ భౌగోళికంగా అన్ని రకాల వసతులు పుష్కలంగా ఉన్నాయని తెలిపారు. 1956 నుండి గుంతకల్లు జిల్లాకు కావాల్సిన అర్హతలు కలిగి ఉంది కానీ నాయకులు నిర్లక్ష్యం, స్వార్థం ప్రజల పాలిట శాపంగా మారిందన్నారు, ఇప్పటికైనా ప్రభుత్వం పునరాలోచన చేసి గుంతకల్లును జిల్లాగా ప్రకటించాలని డిమాండ్ చేస్తూ రాబోయే రోజుల్లో గుంతకల్ జిల్లా సాధన సమితి చేపట్టబోయే ప్రతి ఉద్యమానికి జనసేన పార్టీ అండగా ఉంటుందని తెలిపారు. ఈ కార్యక్రమంలో రాష్ట్ర సాయిధరంతేజ్ యువత అధ్యక్షులు పవర్ శేఖర్, సూర్యనారాయణ, గాజుల రాఘవేంద్ర, సుబ్బయ్య, మధు, మంజు తదితరులు పాల్గొన్నారు.

### జీకే ఫౌండేషన్ ఆధ్వర్యంలో

# డొక్కా సీతమ్మ 'ఆహార నిధి' కార్యక్రమం

**విశాఖపట్నం, (జనస్వరం) :** జనసేన అధినేత పవన్ కళ్యాణ్ ఆశయానికై పేద ప్రజల ఆకలి నింపే ప్రయత్నంగా ఆంధ్రుల అన్నపూర్ణ డొక్కా సీతమ్మ 'ఆహార నిధి' కార్యక్రమం కేజీహెచ్ వద్ద మధ్యాహ్నం 12 గంటలకి నిర్వహించారు. ఈ కార్యక్రమం జనసేన పార్టీ సంయుక్త జికె ఫౌండేషన్ ఆధ్వర్యంలో జనసేన దక్షిణ నియోజకవర్గం ముఖ్య నాయకులు గోపి కృష్ణ (జీకే) చేతుల మీదుగా నిర్వహించారు. ఈ కార్యక్రమానికి సహాయం చేసిన శ్రీనుకి, నాయుడుకి అలాగే సత్యనారాయణకి ప్రత్యేక ధన్యవాదాలు తెలిపారు. ఈ కార్యక్రమంలో వీర మహిళలు నాగమణి, సంతోషి, జనసైనికులు మచ్చ రాజు, అరుణ్ అలాగే ఫౌండేషన్ సభ్యులు పాల్గొన్నారు.



# జనగామ సంఘటన తీవ్రంగా కలిచి వేసింది

### జనసేన నాయకులు బైరి వంశీ కృష్ణ



**హనుమకొండ, (జనస్వరం) :** ఉమ్మడి వరంగల్ జిల్లాలో భాగమైన జనగామ నియోజకవర్గంలో రెండు రోజులుగా అధికార ప్రతిపక్ష పార్టీ కార్యకర్తలు, నాయకులు వ్యవహరించిన తీరు తీవ్రంగా కలిచి వేసిందని జనసేన పార్టీ గ్రేటర్ వరంగల్ అధ్యక్షులు బైరి వంశీ కృష్ణ అన్నారు. ఒకవైపు జనసేన అధి నేత పవన్ కళ్యాణ్ యువతకి మంచి రాజకీయ భవిష్యత్ ఇవ్వాలని జనసేన పార్టీని స్థాపించి మంచి మార్గంలో నడిపిస్తుంటే మిగతా పార్టీ నాయకులు యువతకి రాడ్లు, కర్రలు ఇచ్చి రోడ్డు మీదకు ఎక్కి తలలు పగలుకొట్టుకునే రాజకీయం నేర్పిస్తున్నారు. నీతిమాలిన రాజకీయాలు చేస్తూ కేవలం నాయకుల రాజకీయ లబ్దికోసం యువత జీవితాలను నాశనం చేస్తున్నారు. యువతని రాజకీయ లబ్దికోసం వాడుకుంటూ కేవలం ఓటు బ్యాంకుగా చూస్తున్న ఈ నాయకులకు రాబోయే రోజుల్లో తగిన బుద్ధి చెప్తారని అన్నారు.

# భాషా వలంటీర్ల పట్ల ఇంత దుర్మార్గంగా ప్రవర్తిస్తారా?

**- లాఠీచార్జ్ చేయడాన్ని తీవ్రంగా ఖండిస్తున్నాం**

**- జనసేనపార్టీ అరకు పార్లమెంట్ అధికార ప్రతినిధి మాదాల శ్రీరాములు**



**అరకు, (జనస్వరం) :** సుమారుగా మూడు నాలుగు నెలలుగా శాంతియుతంగా నిరసన తెలుపుతున్న భాషా వలంటీర్ల పట్ల ఇంత కర్కశంగా ప్రవర్తిస్తారా? అని జనసేన అరకు పార్లమెంట్ అధికార ప్రతినిధి మాదాల శ్రీరాములు, అల్లంగి రామకృష్ణ, బిమిడి మత్యరాజులు ప్రభుత్వంపై మండిపడ్డారు. శాంతియుతంగా నిరసన తెలుపుతున్న భాషా వాలంటీర్లపై లాఠీచార్జ్ చేయడాన్ని ఆయన తీవ్రంగా ఖండించారు. నిరసన కారులతో చర్చలు జరిపి ప్రభుత్వం దృష్టికి తీసుకెళ్లి సమస్యను పరిష్కరించాల్సింది పోయి ఇలా కర్కశంగా, దుర్మార్గంగా లాఠీచార్జ్ చేయడాన్ని జనసేన తీవ్రంగా భావిస్తోందని ఆగ్రహం వ్యక్తం చేశారు. పక్క రాష్ట్రాల వారు వారి భాషలను రక్షించుకునేందుకు తీవ్ర స్థాయిలో ఉద్యమాలు చేస్తుంటే ఇక్కడ పాలకులకు మాతృభాషను గౌరవించాలన్న కనీస ఇంగిత జ్ఞానం కూడా లేకపోవడం శోచనీయమని ఆయన ఆవేదన వ్యక్తం చేశారు. మన మాతృభాష బోధకులు లేకుంటే తల్లి భాష ఎలా అభివృద్ధి చెందుతుందన్న స్పృహ కూడా లేదంటే ఈ పాలకులను ఏమనుకోవాలని ప్రశ్నించారు. ఎంతసేపు స్థానిక ఎమ్మెల్యే, ఎంపీలకు వారి స్వార్థ ప్రయోజనాలే తప్ప ప్రజా సమస్యలు పట్టవని విమర్శించారు. ఎమ్మెల్యే ఇంటికి, ఎంపీ క్యాంప్ ఆఫీస్‌కి కూతవేటు దూరంలోనే భాషా వలంటీర్లు నిరసనలు తెలుపుతున్నా మీకు మనసు కరగలేదా? వలంటీర్లు కొత్తగా జాబ్‌లు అడగడం లేదని, పాత వాటినే రెన్యూవల్ చేయమని అడుతున్నారని, వారు కోరింది గొంతమ్మ కోరికలు కావన్న విషయాన్ని ఈ పాలకులు గుర్తుంచుకోవాలన్నారు. భాషా వలంటీర్లను రెన్యూవల్ చేయకపోతే వీళ్లు ఉపాధి కోల్పోయే అవకాశం ఉందని, మన్యంలో మాతృభాషలు ప్రమాదంలో కూడా పడిపోతాయని ఆవేదన వ్యక్తం చేశారు. సీఎం జగన్‌రెడ్డి ఎన్నికల సమయంలో ప్రతిఏటా జాబ్ క్యాలెండర్ విడుదల చేస్తామని నిరుద్యోగ సమస్యను లేకుండా చేస్తామని ఎక్కబడితే అక్కడ చెప్పిన వ్యక్తి ఈ రోజు దాని ఊసే ఎత్తలేదని విమర్శించారు. జాబ్ క్యాలెండర్ ఏటా విడుదల చేస్తే ఇలా నిరుద్యోగులు రోడ్లపైకి వచ్చే అవకాశం ఉండదన్నారు. ప్రతి సంవత్సరం డీఎస్సీ తీస్తామని చెప్పిన జగన్‌రెడ్డి దాని గురించే ఈ రోజు మాట్లాడకపోవడం వల్ల నిరుద్యోగ యువత ఈ రోజు ఇలా తమ నిరసనను తెలుపుతుంటే లాఠీచార్జ్‌లు చేయడం ఎంతవరకూ సమంజసమని ప్రశ్నించారు. భాషా వాలంటీర్లను చర్చలకు పిలిచి వారి ఉద్యోగాల రెన్యూవల్‌కు ప్రభుత్వం సహకరించాలని జనసేనపార్టీ నాయకులు శ్రీరాములు రామకృష్ణ మత్యరాజు డిమాండ్ చేశారు.

## సామాజిక మాధ్యమాల్లో తప్పుడు ప్రచారాలు చేస్తే సహించం

**జనసేన నాయకులు గొల్లపల్లి వెంకట రమణ**



**రాయవరం, (జనస్వరం) :** తూర్పు గోదావరి జిల్లా మండపేట నియోజకవర్గం రాయవరం మండలం చెల్లూరు గ్రామంలో ఎటువంటి సంబంధం లేని తనపై తప్పుడు పత్రాలు సృష్టించి సామాజిక మాధ్యమాల్లో ప్రచారం చేస్తున్న చెల్లూరు గ్రామ పంచాయతీ ఇంచార్జీ కార్యదర్శి దేశాల శ్రీనివాసుపై కోర్టులో పరువు నష్టం దావా వేస్తానని జనసేన నాయకులు గొల్లపల్లి వెంకటరమణ అన్నారు. గురువారం తన స్వగృహం వద్ద ఏర్పాటు చేసిన విలేకరుల సమావేశంలో ఆయన మాట్లాడుతూ సమాజంలో గౌరవంగా బతుకుతున్న తనపై తప్పుడు ప్రచారం చేయడం, తప్పుడు కేసులు బనాయించి తనను ఇబ్బందికి గురిచేయడం ఎంతవరకు సమంజసమన్నారు. గ్రామ పౌరుడిగా గ్రామ పంచాయతీలో ఏం జరుగుతుందో తెలుసుకునే భాధ్యత పౌరుడిగా తనకు ఉందన్నారు. ఏదైన సమాచారాన్ని తాను అనేక సార్లు ఫోన్ చేసి తెలుసుకున్నారు. కానీ సమాచార హక్కు చట్టం ద్వారా నేను ఎటువంటి విషయాన్ని అడగలేదన్నారు. కానీ పత్రికలో తన పేరును చేర్చుడాన్ని తప్పుబట్టారు. ఆయన సుమారు 6 సంవత్సరాల పైగా పని చేస్తున్న వెంటూరు గ్రామ పంచా యితీలో అవినీతి భారీ స్థాయిలో జరిగిందనే విషయం అదే గ్రామానికి చెందిన గతంలో ఈయన ద్వారా వేదింపులకు, తపుడు కేసులకు గురైన ఒక వ్యక్తి ద్వారా తెలిసిందన్నారు. ఆ వ్యక్తి ఇచ్చిన పూర్తి సమాచారంలో ఇక నుండి ఆయన అవినీతిపై పోరాటం చేస్తానన్నారు.

## అస్లాం కుటుంబాన్ని పరామర్శించిన పోతిన మహేష్



**విజయవాడ, (జనస్వరం) :** సయ్యద్ అస్లాం కుటుంబ సభ్యులును జనసేన పార్టీ నగర అధ్యక్షులు, రాష్ట్ర అధికార ప్రతినిధి, పశ్చిమ ఇంచార్జి పోతిన వెంకట మహేష్ పరామర్శించారు.

## మత్యకార అభ్యున్నతి యాత్ర విజయవంతం చేయాలి

**మండపేట జనసేన ఇంఛార్జ్ వేగుళ్ళ లీలాకృష్ణ**



**మండపేట, (జనస్వరం) :** జనసేనపార్టీ అధ్యక్షులు పవన్ కళ్యాణ్ మత్యకార కుటుంబాల సమస్యలు తెలుసుకునేందుకు ఈ నెల 20వ తేదీన నరసాపురంలో మత్యకార అభ్యున్నతి సభ నిర్వహించనున్నారని ఈ కార్యక్రమన్ని విజయవంతం చేయాలని మండపేట నియోజకవర్గ జనసేన ఇన్ ఛార్జ్ వేగుళ్ళ లీలా కృష్ణ విజ్ఞప్తి చేసారు. జనసేన శ్రేణులు పెద్ద ఎత్తున తరలి రావాలని పిలుపునిచ్చారు. కాకినాడ రూరల్ సూర్యారావు పేట (లైట్ హౌస్) నుండి మత్యకార అభ్యున్నతి యాత్రను పార్టీ పీఏసీ చైర్మన్ నాదెండ్ల మనోహర్ పారంభిస్తారని తెలిపారు. 13,14 తేదీల్లో రెండు రోజులు పాటు ఈ యాత్రలో ఆయన పాల్గొంటారన్నారు. అనంతరం పార్టీ శ్రేణులతో భేటి కానున్నారని తెలిపారు. నియోజకవర్గ నలుమూలలా నుండి పార్టీ నాయకులు, కార్యకర్తలు జనసైనికులు విచ్చేసి ఘన స్వాగతం పలికి, ఈ పర్యటనను విజ యవంతం చేయాలని విజ్ఞప్తి చేశారు. ఆదివారం ఉదయం 9.00 గంటలకు సూర్యాపేట నుండి యాత్ర ప్రారంభమ వుతుందన్నారు. సోమవారం ఉదయం 9.00 గంటలకు కాకినాడ రూరల్ ప్రాంతం మహాలక్ష్మి నగర్ అర్చ్ దగ్గర నుండి మహాలక్ష్మి నగర్, డ్రైవర్స్ కాలనీ, పగడాల పేట ప్రాంతాల పర్యటన ఉంటుందని తెలిపారు.

## దీక్షిత కేసు ఫాస్ట్ ట్రాక్ కోర్టులో విచారణ చేయాలి

**- వైఎస్ జగన్ రెడ్డి ప్రభుత్వం ఆ దిశగా ఆదేశాలు జారీ చేయాలి.**

**- జైన్ సమాజం వినోద్ జైన్ ను బహిష్కరించాలి.**

**- జైన్ సమాజం దీక్షిత కుటుంబ సభ్యులను పరామర్శించి వారికి సంఘీభావం తెలియజేయాలి**

**- జనసేన పార్టీ విజయవాడ నగర అధ్యక్షుడు పోతిన వెంకట మహేష్**

**విజయవాడ, (జనస్వరం) :** దీక్షిత తల్లి దండ్రులను వారి స్వగృహంలో జనసేన పార్టీ నగర అధ్యక్షులు, రాష్ట్ర అధికార ప్రతినిధి పశ్చిమ నియోజకవర్గ ఇంఛార్జి పోతిన వెంకట మహేష్ పరామర్శించారు. దీక్షిత తల్లిదండ్రుల్ని పరామర్శించిన అనంతరం మహేష్ మాట్లాడుతూ దీక్షిత కేసును ఫాస్ట్ ట్రాక్ కోర్టులో విచారణ చేయాలని, సీఎం జగన్ దీక్షిత కేసును ఫాస్ట్ ట్రాక్ కోర్టులో విచారణ చేసే దిశగా చర్యలు చేపట్టాలని దీక్షిత కుటుంబానికి నిజంగా అండగా నిలబడాలనుకుంటే మహిళా కమిషన్ చైర్మన్ వాసిరెడ్డి పద్మ, మంత్రి వెల్లంపల్లి శ్రీనివాసరావు ఈ కేసును ఫాస్ట్ ట్రాక్ కోర్టులో విచారణ చేపట్టేలా సీఎం జగన్ వద్ద నుండి నిర్ణయం ప్రకటించే లాగా చర్యలు తీసుకోవాలన్నారు. అదేవిధంగా జైన్ సమాజం అంటే సమాజానికి చీమకు కూడా హాని తలపెట్టని విధంగా ఉంటారని, అనేక సేవా కార్యక్రమాలు చేపడతారని అటువంటి జైన సమాజం నుంచి వినోద్ జైన్ లాంటి వ్యక్తులను బహిష్కరించాలని, జైన సమాజం వారు దీక్షిత కుటుంబ సభ్యులను పరామర్శించి వారికి సంఘీభావం తెలియజేయాలని కోరారు. 38,39 డివిజన్ అధ్యక్షులు లీలకరుణాకర్, ఏలూరు.సాయిశరత్, నగర సంయుక్త కార్యదర్శి గన్ను.శంకర్, రాము తదితరులు పాల్గొన్నారు.

జనస్వరం
అక్షరమే ఆయుధం
www.janaswaram.com

**పాఠకులకు మనవి**

జనస్వరం ఈ - వార్తపత్రిక (వార సంచిక) నందు మీ వాణిని వినిపించాలనుకుంటున్నారా? మీ నియోజకవర్గ ప్రాంతంలో జరిగిన సంఘటన లను మన వార్తా పత్రిక నందు పంచుకోవాలనుకుంటున్నారా..? మీ సమ స్యలను మా పత్రికలో విన్నవించుకోవాలని అనుకుంటున్నారా..? మీ స్వరంతో ప్రజలకు మరింత చేరువ అవ్వాలంటే మాకు ఈ కింది వాటిని పంపించండి
వాట్సాప్ / టెలిగ్రామ్ - 9642067900
జీ మెయిల్ - janaswaramnews@gmail.com

జనస్వరం న్యూస్ వెబ్ సైట్ మరియు వార్తాపత్రిక మరింత నాణ్యమైన వార్తా ప్రపంచాన్ని మీ ముందుకు తీసుకురావడానికి మీ వంతు సహాయంగా ఆర్థికంగా, చేదోడుగా నిలవాలని కోరుకుంటున్నాము..
phone pe / google pay
UPI id : janaswaram@ybl